

నేను ఈ ప్రశ్నలో చిక్కుకోను. మీరు ఒకటి ఆలోచిస్తూ, మరొ కటి అడుగుతున్నారు.నేను ఒక సమాధానం చెబితే, మీరు దాన్ని మీకు నచ్చినట్లుగా, ప్రత్యక్షంగా నో లేదా పరోక్షంగానో అర్థం చేసు కుంటారు. ఆ తర్వాత, "గురు దేవా, మీరే కదా ఇలా చెప్పారు" అని అంటారు. కాదు, ఆత్మగౌర వం వేరు, అహం (అహంకారం) వేరు. అహంకారం వల్ల డాంబికా లు, నటించే స్వభావం పుడతా యి. ఆత్మగౌరవం అనేది ఎవరూ మీ నుండి లాక్కోలేనిది.మీకు ని జమైన ఆత్మగౌరవం ఉంటే, లక్ష మంది మిమ్మల్ని అవమానిం చి నా, మీరు చిరునవ్వుతోనే ఉం టారు. విమర్శలను స్వీకరించం డి; ఎదుటివారు ఏమి చెప్పాలో అది వారి ఇష్టం. ఒకసారి ఎవరో నన్నే ఏదో అన్నారు. అప్పుడు నేను, "వారి అజ్ఞానాన్ని వ్యక్తపరి చే హక్కు వారికి ఉంది కదా!" అ ని అన్నాను. నిజమే కదా? మన మనశ్శాంతిని మనం ఎందుకు పాడు చేసుకోవాలి? ఏ పరిస్థి తుల్లోనైనా మీ మనశ్శాంతిని కాపాడుకోండి.

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ

www.prajadeevena.com

ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 357 | గురువారం | 29 అక్టోబర్ 2026 | పేజీలు : 04 వెల ₹ 5

ఎల్ నినోను ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయిలో ప్రణాళికలు

ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు
గ్రామ స్థాయి నుంచీ ముందస్తు చర్యలు
జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పని
ఎక్కువ వేతనాలు ఇస్తే.. దానికి తగ్గట్టు
మెటీరియల్ కాంపోనెంట్ నిధుల రాక
ఒక్కో గ్రామానికి రూ.50 లక్షల నుంచి
రూ.కోటి వరకు సమకూరే అవకాశం
వాటితో గ్రామాల్లో వసతులు, అభివృద్ధి
భూగర్భజలాల పెంపుకు చర్యలు
ఎంపీడీవోల ఆధ్వర్యంలో కమిటీలు
అలసత్వం వహిస్తే సర్పంచ్‌లకు నోటీస్‌లు
పంచాయతీరాజ్ ఉన్నతాధికారులతో
మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్

ప్రజా దీవెన, హైదరాబాద్ : ఎల్‌నినో, కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా సన్నద్ధమవుతోంది. గ్రామీణ స్థాయి నుంచీ ముందస్తు చర్యలు చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో గ్రామాల్లో ఉపాధి హామీ పనులు పెంచాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తికి పనిచూపాలని పంచాయతీరాజ్ శాఖ నుంచి స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. ఉ పాధి కూలీలు పెరిగితే.. వేతనాల చెల్లింపుల ఆధారంగా మెటీరియల్

మిగతా 2 లో



నగరానికి నీటి సమస్య రావొద్దు

క్యూర్ ఏరియాలో ఎస్టీపీలు వందశాతం పనిచేయాలి..
డేటా సెంటర్లకు శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయాలి
తాగునీటి సరఫరా, ఎస్టీపీలపై సమీక్షలో సీఎం రేవంత్



కలిసికట్టుగా కరువును కట్టడి

అఖిలపక్ష సమావేశంలో అధికార, విపక్షాల పరస్పర విమర్శలు
కాళేశ్వరం ప్రాజెక్టును వాడుకుంటే పరిస్థితి మెరుగ్గా ఉండేదన్న బీఆర్ఎస్
ఎన్‌డీఎస్‌ఏ వద్దన్నందునే బ్యారేజీల్లో నీటిని నిల్వచేయలేదన్న మంత్రి ఉత్తమ్
అన్ని పార్టీల సహకారంతో కరువును ఎదుర్కొంటామన్న డిప్యూటీ సీఎం భట్టి
కరువుపై ప్రభుత్వం వద్ద నిర్దిష్టమైన ప్రణాళిక లేదని బీజేపీ విమర్శ

2



కుండపోత వానలతో, రాకాసి గాలుల బీభత్సంతో రాష్ట్రాన్ని కకావికలం చేసిన అతి తీవ్ర తుఫాన్ 'ఆర్నబ్' బుధవారం యానాం– నరసాపురం మధ్య పల్లెపాలెం (వశిష్ఠ గోదావరి) వద్ద తీరం దాటింది. ఆ సమయంలో గంటకు 150 కిలోమీటర్ల వేగంతో వీచిన పెనుగాలులతో శివమెత్తినట్టు భారీ వృక్షాలు ఊగి రహదారులపై పడ్డాయి. తుఫాను తీరం దాటే సమయంలో విశాఖలో 31 సెంటీమీటర్ల వర్షం పడింది.



ఆర్నబ్ ఆలజడి

ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాలు అతలాకుతలం

యానాం- నరసాపురం మధ్య తీరం దాటిన తుఫాన్
ఆ సమయంలో వర్షాల హోరు.. పెనుగాలుల బీభత్సం
గంటకు 150 కిలోమీటర్ల వేగంతో విలయ ఘోష
'విశాఖ'లో 30 సెం.మీ.కు పైగా వర్షం
గెడ్డలు ప్రమాదకరంగా పొంగుతుండటంతో
వణుకుతున్న ఉత్తరాంధ్ర.. ఘాట్లు, రహదారులు బంద్
విద్యుదాఘాతం, చెట్లు, స్తంభాలు పడి 9 మంది మృతి



2



04

కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు

డీఏ 3 శాతం పెంపు.. జులై 1 నుంచే వర్తింపు
48.54 లక్షల మంది ఉద్యోగులకు లబ్ధి
68.71 లక్షల మంది పెన్షనర్లకు ప్రయోజనం
రూ.10 వేల కోట్లతో కంటైనర్ల తయారీ ప్రోత్సాహక పథకం

తెలంగాణలో ఐపీఎస్‌ల బదిలీలు

అప్రాధాన్య పోస్టుకు జయేశ్ రంజన్
మెట్రోపాలిటన్ ఏరియా శాఖ నుంచి తప్పించి
అటవీ శాఖకు బదిలీ చేసిన ప్రభుత్వం
వీఆర్ఎస్ తీసుకుంటారన్న వార్తల వల్లే వేటు?
విద్యుత్తు శాఖ స్పెషల్ సీఎస్‌గా వికాస్‌రాజ్
సర్ఫరాజ్‌కు అదనంగా 'మెట్రోపాలిటన్'
'గిరిజన సంక్షేమం' నుంచి సవ్యసాచి ఔట్

04

రాష్ట్రంలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. ముఖ్యంగా సీనియర్ ఐఏఎస్‌లకు ప్రభుత్వం స్థానచలనం కల్పించింది. స్వచ్ఛంద పదవీ విరమణ (వీఆర్ఎస్) తీసుకోవాలనుకుంటున్న సీనియర్ ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్‌ను కూడా బదిలీ చేసింది. పైగా, ఆయనను కీలకమైన మెట్రోపాలిటన్ ఏరియా, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ నుంచి తప్పించి.. అంతగా ప్రాధాన్యం లేని అటవీ, పర్యావరణ శాఖకు మార్చింది.



రైల్ నిలయం వద్ద కదంతొక్కిన కాంగ్రెస్

రైల్వే జీఎం ఆఫీస్‌కు కాంగ్రెస్ శ్రేణులు
రైళ్లను నడపలేమన్న రైల్వే అధికారులు
రైల్ నిలయం వద్ద ఆందోళన.. ఉద్రిక్తత
మోదీ, షా కుట్ర వల్లే.. : మహేశ్ గౌడ్

3

నవంబరు 1న న్యూఢిల్లీలోని రాంలీలా మైదానంలో ఇండియా కూటమి భారీ బహిరంగ సభ నిర్వహించనున్న దృష్ట్యా దేశ రాజధానికి హైదరాబాద్ నుంచి ప్రత్యేక రైళ్లను నడపాలని కాంగ్రెస్ నేతలు కోరారు. ఈ మేరకు బుధవారం టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో పాటు సుమారు 150 మంది కార్యకర్తలు సికింద్రాబాద్ రైల్ నిలయం సమీపంలో ఉన్న పెట్రోల్ బంకు నుంచి నడుచుకుంటూ రైల్వే జీఎం కార్యాలయానికి వెళ్లారు.

ఎల్ నినోను ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయిలో ప్రణాళికలు

మొదటి పేజీ తరువాయి

కాంపోనెంట్ కూడా పెరుగుతుందని పేర్కొంది. దానితో అభివృద్ధి పనులకు నిధుల సమస్య కూడా ఉండదని స్పష్టం చేసింది. గ్రామాల్లో ఉపాధి పనులకు, పశు సంపదను కాపాడేందుకు, తాగు, సాగునీటి వనరుల సంరక్షణ, మౌలిక సదుపాయాల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని దిశానిర్దేశం చేసింది.

దీనికి సంబంధించి బుధవారం పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులతో కలిసి మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 12 వేల మంది సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడారు. నీటి సమస్య, కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు గ్రామస్థాయిలో ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉపాధి పనులు వేగవంతం చేయడంతోపాటు చెరువుల పునరుద్ధరణ, భూగర్భజలాల పెంపు, నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామీణ ప్రజలకు భరోసా కల్పించాలని స్పష్టం చేశారు.

గరిష్ఠ స్థాయిలో ఉపాధి కల్పించండి...

రాష్ట్రంలోని 12,516 పంచాయతీల్లో ఉపాధి పనులు ప్రారంభమయ్యాయని, మిగతా 244 పంచాయతీల్లోనూ వెంటనే చేపట్టాలని మంత్రి సీతక్క ఆదేశించారు. అక్టోబరు 27న ఉపాధి పనులకు రికార్డు స్థాయిలో 3,97,788 మంది కూలీలు హాజరయ్యారని.. ఈ సంఖ్యను మరింత పెంచాలని సూచించారు. ఫామ్‌పాండ్లు, ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీచార్జ్ పనులు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఉపాధి పథకం ద్వారా వచ్చే నిధులు సద్వినియోగం చేసుకోవాలని, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులకు వినియోగించుకోవాలని సూచించారు. ఒక్కో గ్రామానికి రూ.50 లక్షల నుంచి రూ.కోటి వరకు నిధులు సమకూరే అవకాశం ఉంటుందన్నారు. అభివృద్ధి పనుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విధుల్లో అలసత్వం వహించే సర్పంచులకు నోటీసులు ఇస్తామన్నారు. ఇక మంత్రి సీతక్క పలువురు సర్పంచులతో మాట్లాడి గ్రామాల్లో జరుగుతున్న పనుల వివరాలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేస్తే క్రేంద్రం నుంచి నిధులు వస్తాయని గుర్తు చేశారు. జీపీఎసఏపీ పోర్టల్‌లో ప్రతి గ్రామ పంచాయతీ వివరాలు ఉన్నాయని, ఆ వ్యవస్థను ఉపయోగించుకొని పనుల ప్రణాళికలు, అమలు, పర్యవేక్షణ మెరుగుపర్చాలని సూచించారు.

ఎంపీడీవో నేతృత్వంలో మండల స్థాయి కమిటీలు

ఎల్‌నినో ప్రభావం వల్ల ఏర్పడే సమస్యలపై ముందస్తు అంచనా వేసి నివారణ చర్యలు చేపట్టేందుకు మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ బుధవారం జీవో 579 ద్వారా మార్గదర్శకాలు జారీ చేసింది. ఎంపీడీవో చైర్మన్‌గా పంచాయతీరాజ్, సాగునీరు, గ్రామీణ నీటి సరఫరా శాఖల్లోని ఏఈలు, మండల వ్యవసాయ అధికారి, పశువైద్య అధికారి, ఉద్యానవన అధికారి సభ్యులుగా ఉంటారు. మండల పరిషత్ అధికారి(ఎంపీవో) కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అవసరాన్ని బట్టి ఇతర శాఖల అధికారులను కమిటీలో చేర్చే అధికారాన్ని ఎంపీడీవోకు ఇచ్చారు. ఈ కమిటీ గ్రామాల్లో అవసరాలను గుర్తించడం, చేయాల్సిన పనులకు అంచనాలు సిద్ధం చేయడం, వివిధ శాఖల అనుమతులు పొందిన పనులు అమలు చేయడం వంటివి ప్రధాన బాధ్యతలని పేర్కొంది. ఈ కమిటీలు రాష్ట్రవ్యాప్తంగా 35,959 చిన్న నీటి వనరులపై దృష్టిపెట్టాలని సూచించింది. మహిళా సంఘాల సహకారంతో ఆయా పంచాయతీల పరిధిలోని చెరువుల్లో నీటి లభ్యత ఆధారంగా పశుగ్రాసం పెంచాలని సూచించింది. తీవ్ర వర్షాభావ ప్రాంతాల్లో పశువుల తాగునీటి తొట్టెల నిర్మాణం చేపట్టాలని ఆదేశించింది. గ్రామీణ కుటుంబాలకు ఉపాధి కల్పించేలా వీలైనన్ని ఎక్కువ పనులు చేపట్టాలని సూచించింది. పనిదినాలు, వేతనాల చెల్లింపులపై నిరంతరం సమీక్ష చేయాలని పేర్కొంది. ఈ కమిటీలు ప్రతి వారం జిల్లా కలెక్టర్లకు పనుల పురోగతిపై నివేదికలు ఇవ్వాలని ఆదేశించింది. అన్ని మండలాల్లో సమన్వయ కమిటీల ఏర్పాటు బాధ్యతను కలెక్టర్లకు అప్పగించింది. కమిటీల పనితీరును సమీక్షించాలని ఆదేశించింది.

నగరానికి నీటి సమస్య రావొద్దు

క్యూర్ ఏరియాలో ఎస్టీపీలు వందశాతం పనిచేయాలి..

డేటా సెంటర్లకు శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయాలి

తాగునీటి సరఫరా, ఎస్టీపీలపై సమీక్షలో సీఎం రేవంత్

ప్రజా దీవెన, హైదరాబాద్ : రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరా విషయంలో అప్రమత్తంగా ఉండాలని, రిజర్వాయర్లలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. బుధవారం క్యూర్ ఏరియాలో మంచినీటి సరఫరా, ఎస్టీపీల నిర్మాణం, ట్రీటెడ్ వాటర్ వినియోగంపై ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీసీలోని బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్‌నినో నేపథ్యంలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని క్యూర్ ఏరియాలోని మురుగునీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీలు) వందశాతం సామర్థ్యంతో పనిచేసేలా చూడాలన్నారు. శుద్ధి చేసిన నీటిని సెక్రటేరియట్‌తోపాటు సీఎంవో, ఔటర్ రింగ్ రోడ్డు, మెట్రో రైల్, ఇతర శాఖల కార్యాలయాల్లో పచ్చదనం నిర్వహణ, ఇతర అవసరాలకు వినియోగించేలా చూడాలని సూచించారు. పబ్లిక్ పార్కులు, రోడ్ల శుభ్రతకు కూడా ట్రీటెడ్ వాటర్‌నే వాడాలన్నారు. భవన నిర్మాణంలో శుద్ధి చేసిన నీటినే



వాడాలనే నిబంధనను కచ్చితంగా అమలు చేయాలని పేర్కొన్నారు. ప్రైవేటు ఎస్టీపీల ఏర్పాటును ప్రోత్సహించాలని, డేటా సెంటర్లకు శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయాలని అన్నారు. ఎస్టీపీల నిర్వహణకు సోలార్ విద్యుత్‌ను వినియోగించే అవకాశాలను పరిశీలించాలని రెడ్కో ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు. ఎస్టీపీల్లో నీటి శుద్ధికి అత్యాధునిక సాంకేతిక ప్రమాణాలను పాటించాలని, నీటి నాణ్యత విషయంలో రాజీ పడవద్దని అన్నారు. ప్రతీ శుద్ధి కేంద్రం వద్ద ప్రత్యేక అధికారిని నియమించాలని, అన్ని ప్లాంట్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానించి నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కేంద్రాల పనితీరును ఎప్పటికప్పుడు హైడ్రా పర్యవేక్షించాలన్నారు.

ట్యాంకర్లను ట్రాకింగ్ చేయాలి..

ట్రీటెడ్ వాటర్ సరఫరా చేసే ట్యాంకర్లను ట్రాకింగ్ చేసేలా వ్యవస్థను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నీటి వినియోగంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ట్రీటెడ్ వాటర్ కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నంబరు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్టీపీల నిర్వహణ, ట్రీటెడ్ వాటర్ వినియోగానికి సంబంధించి నవంబరు 1 నుంచి ఆదేశాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కాగా, 26 ఎస్టీపీల్లో ట్రీటెడ్ వాటర్‌ను ప్రస్తుతం గ్రీన్ ట్యాంకర్స్ ద్వారా పంపిణీ చేస్తున్నట్టు జలమండలి అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. వినియోగదారుల నుంచి కేవలం రవాణా రుసుము మాత్రమే వసూలు చేస్తున్నామని, నీళ్లను ఉచితంగా అందిస్తున్నామని వివరించారు. సమీక్షలో సీఎస్ సంజయ్ జాజు, సీఎంవో కార్యదర్శి మాణిక్‌రాజ్, పాఠశాల విద్యాశాఖ డైరక్టర్ నవీన్ నికోలస్, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్లు సృజన, వినయ్‌కృష్ణారెడ్డి, జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి, టీజీఎస్‌పీడీసీఎల్ ఎండీ జితేష్ వి.పాటిల్, పీసీబీ మండలి సభ్యకార్యదర్శి రవి, ఐ అండ్ పీఆర్ ప్రత్యేక కమిషనర్ ముకుందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో ఐపీఎస్‌ల బదిలీలు

అప్రాధాన్య పోస్టుకు జయేశ్ రంజన్

మెట్రోపాలిటన్ ఏరియా శాఖ నుంచి తప్పించి అటవీ శాఖకు బదిలీ చేసిన ప్రభుత్వం

వీఆర్ఎస్ తీసుకుంటారన్న వార్తల వల్లే వేటు?

విద్యుత్తు శాఖ స్పెషల్ సీఎస్‌గా వికాస్‌రాజ్

సర్ఫరాజ్‌కు అదనంగా 'మెట్రోపాలిటన్'

'గిరిజన సంక్షేమం' నుంచి సవ్యసాచి ఔట్

సెలవులో వెళ్లనున్న జయేశ్ రంజన్!

ప్రజా దీవెన, హైదరాబాద్ : రాష్ట్రంలో భారీగా ఐపీఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. ముఖ్యంగా సీనియర్ ఐపీఎస్‌లకు ప్రభుత్వం స్థానచలనం కల్పించింది. స్వచ్ఛంద పదవీ విరమణ (వీఆర్ఎస్) తీసుకోవాలనుకుంటున్న సీనియర్ ఐపీఎస్ అధికారి జయేశ్ రంజన్‌ను కూడా బదిలీ చేసింది. పైగా, ఆయనను కీలకమైన మెట్రోపాలిటన్ ఏరియా, అర్బన్ డెవల్‌పమెంట్ శాఖ నుంచి తప్పించి.. అంతగా ప్రాధాన్యం లేని అటవీ, పర్యావరణ శాఖకు మార్చింది. ఇక ఈ నెల 31న పదవీ విరమణ పొందనున్న దానకిశోర్‌ను గవర్నర్ కార్యదర్శిగా నియమించింది. ఈ మేరకు బదిలీలకు సంబంధించిన ఉత్తర్వులను సీఎస్ సంజయ్ జాజు జారీ చేశారు. రాష్ట్రంలో అత్యంత సీనియర్ ఐపీఎస్ కె.రామకృష్ణారావు తర్వాత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవిని ఆశించి, అది దక్కకపోవడంతో వీఆర్ఎస్ తీసుకోవాలనుకుంటున్నట్లు భావిస్తున్న జయేశ్ రంజన్‌ను ఈ కీలక సమయంలో ప్రభుత్వం బదిలీ చేయడం గమనార్హం. జీహెచ్ఎంసీని విభజించి.. జీహెచ్ఎంసీ, మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లను ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. రింగు రోడ్డు లోపల ఉన్న ప్రాంతాలన్నింటినీ ఈ మూడు కార్పొరేషన్ల పరిధిలోకి తెస్తూ.. మెట్రోపాలిటన్ ఏరియా, అర్బన్ డెవల్‌పమెంట్ (హెచ్ఎండీఏ లిమిట్స్) శాఖను ఏర్పాటు చేసింది. హెచ్ఎండీఏ లిమిట్స్‌లో పారిశ్రామిక పార్కులు, రింగు రోడ్డు లోపల రెసిడెన్షియల్ జోన్లు వంటి వాటిని ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో చేపట్టే అవకాశాలున్నాయి. ఇలాంటి కీలక కార్యక్రమాలను చేపడుతున్న నేపథ్యంలో.. మెట్రోపాలిటన్ ఏరియా, అర్బన్ డెవల్‌పమెంట్ శాఖను కొత్తగా ఏర్పాటు చేసి, పట్టణాభివృద్ధిపై అనుభవం, పరిజ్ఞానం ఉన్న జయేశ్ రంజన్‌ను ఏరికోరి ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించింది. పైగా.. డిసెంబరు 7, 8, 9వ తేదీల్లో 'ఇన్వెస్ట్ తెలంగాణ' గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించనుంది. ఈ సదస్సులో విదేశీ సంస్థలతో సమన్వయం చేయడం, ఎంవోయూల రూపకల్పనలో జయేశ్ రంజన్ కీలక భూమిక పోషించాల్సి ఉంది. గతేడాది నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్' గ్లోబల్ సమ్మిట్‌లో కూడా ఆయన అంతా తానై కీలక పాత్ర పోషించారు. ఇలా ప్రభుత్వానికి అన్ని రకాలుగా పనికొచ్చే సీనియర్ అధికారిని అప్రాధాన్య శాఖకు బదిలీ చేయడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఆయన వీఆర్ఎస్ తీసుకోబోతున్నారన్న కారణంతోనే బదిలీ చేసిందా.. అన్న చర్చ సచివాలయంలో జరుగుతోంది. ఆయనను అటవీ, పర్యావరణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించిన ప్రభుత్వం.. ఇదే శాఖ పరిధిలో ఉండే పర్యావరణ పరిరక్షణ శిక్షణ, పరిశోధన సంస్థ (ఈపీటీఆర్ఐ) డైరెక్టర్ జనరల్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది.

పంచాయతీరాజ్ శాఖకు నవీన్ మిట్టల్..

1992 బ్యాచ్‌కే చెందిన మరో సీనియర్ ఐపీఎస్ అధికారి, ప్రస్తుతం రవాణా, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న విక్షిసరాజ్‌ను బదిలీ చేసి, కీలకమైన విద్యుత్తు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ప్రభుత్వం నియమించింది. ఇప్పటివరకు ఈ బాధ్యతల్లో ఉన్న నవీన్ మిట్టల్‌ను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ఇక రాష్ట్ర యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ.వాణీప్రసాద్‌కు క్రీడాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా, హెరిటేజ్ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. ఇప్పటివరకు ఈ అదనపు బాధ్యతలు చూసిన జయేశ్ రంజన్‌ను రిలీవ్ చేసింది. కాగా, ఈపీటీఆర్ఐ డైరెక్టర్ జనరల్‌గా ఉన్న శైలజా రామయ్యర్‌ను బదిలీ చేసి, దేవాదాయ(రెవెన్యూ) శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించింది. రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జాకు గిరిజన సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించింది. ఇప్పటివరకు ఈ అదనపు బాధ్యతలు చూసిన సవ్యసాచి ఘోష్‌ను రిలీవ్ చేసింది. మరోవైపు రాహుల్ బొజ్జాను బీసీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శిగా కూడా అదనపు బాధ్యతల్లో కొనసాగాలని ఆదేశించింది. రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తిని రవాణా, రోడ్లు భవనాల శాఖ కార్యదర్శిగా నియమించింది. రవాణా శాఖ కమిషనర్‌గా, పశు సంవర్ధక శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలను కూడా ఇలంబర్తికి అప్పగించింది. హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌కు మెట్రోపాలిటన్ ఏరియా, అర్బన్ డెవల్‌పమెంట్ శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతల్ని ప్రభుత్వం అప్పగించింది. గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల స్పెషలాఫీసర్‌గా కూడా అదనపు బాధ్యతలు అప్పగించింది. ఇప్పటివరకు ఈ బాధ్యతలను జయేశ్ రంజన్ చూసేవారు. ఇక మహిళా శిశు సంక్షేమం, ఎస్సీ అభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శిగా శ్రుతి ఓఝాను నియమించింది. తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీని బదిలీ చేసి.. ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా నియమించింది. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్‌గా కూడా ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించింది. తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ చైర్మన్, ఎండీ అదనపు బాధ్యతలను కూడా ముషారఫ్ అలీకి అప్పగించింది. ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ సంగీత సత్యనారాయణను బదిలీ చేసి, మహిళా శిశు సంక్షేమం, ఎస్సీ అభివృద్ధి శాఖ డైరెక్టర్‌గా నియమించింది. టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి.పాటిల్‌కు టీజీ రెడ్కో వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది.

అసెంబ్లీలో అత్యవసర తీర్మానం అవసరం

అసెంబ్లీలో ప్రత్యేక తీర్మానం చేయాలి

సీఎం రేవంత్‌కు బీసీలపై చిత్తశుద్ధి లేదు

ఓబీసీ డిక్లరేషన్ సభలో కల్వకుంట్ల కవిత

ప్రజా దీవెన, హైదరాబాద్ : జనగణనలో ఓబీసీల వివరాలు నమోదు చేసేందుకు ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రక్షణసేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఇందుకోసం తమిళ నాడు తరహాలో రాష్ట్ర ప్రభుత్వం కూడా అసెంబ్లీలో ప్రత్యేక తీర్మానం చేసి కేంద్రంపై ఒత్తిడి తేవాలని అన్నారు. కేంద్రం స్పందించకపోతే రాష్ట్రంలో జనగణన ప్రక్రియను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. బుధవారం, హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి ఆర్టీసీ కళాభవన్‌లో నిర్వహించిన ఓబీసీ డిక్లరేషన్ సభలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లను ఎత్తివేసేందుకు కుట్ర చేస్తోందని.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు ఏకమై పోరాడితేనే హక్కులు కాపాడుకోగలమని అన్నారు. జనగణనలో ఓబీసీల వివరాలు నమోదుకు ప్రత్యేక కాలమ్‌తో పాటు డ్రాప్ డౌన్ బాక్స్ ఏర్పాటు చేయాలని కవిత కోరారు. రాబోయే తరాలకు మనం ఇచ్చే ఆస్తి రిజర్వేషన్లు సాధించి పెట్టడమేనని వ్యాఖ్యానించారు. బీసీ కులాలకు సంబంధించి ఒక్క రాష్ట్రంలో ఒక్కో పేరు ఉండటంతో, అందరినీ వేర్వేరుగా లెక్కిస్తే జనాభా తక్కువగా కనిపించే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి కేటాయింపులు తగిన స్థాయిలో దక్కవని చెప్పారు. రూ. 50 లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్‌లో బీసీల కోసం యేటా రూ. 2 వేల కోట్లు కూడా ఖర్చు చేయడం లేదని మండిపడ్డారు. కేంద్రం రూ. 12 వేల కోట్లు ఖర్చు చేసి చేపడుతున్న లెక్కల్లో.. బీసీల సంఖ్య ఎంత ఉందో తేల్చలేకపోతే ఆ ఖర్చు దండగేనని విమర్శించారు. బీసీల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి లేదని కవిత ఆరోపించారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తామని చెప్పిన సీఎం, ప్రధాని మోదీని 30 సార్లు కలిసినా ఈ బిల్లు గురించి మాట్లాడలేదని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల ఓబీసీ, విద్యార్థి సంఘాల నాయకులు, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

కేటీఆర్ నాపై ట్రోల్ చేయిస్తున్నారు

హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు బల్మూరి వెంకట్ భార్య ఫిర్యాదు

ఓ ఎస్సీ యువతి, వెలమ అబ్బాయిని ప్రేమించడం తప్పా?

మా పెళ్లి ఫొటోల్ని వక్రీకరించి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం

సీపీకి ఫిర్యాదులో ఆరోపించిన బల్మూరి ఇందుజా

ప్రజా దీవెన, హైదరాబాద్ : 'ఓ ఎస్సీ యువతి, ఓ వెలమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ప్రేమించడం తప్పా?' అంటూ ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ సతీమణి ఇందుజా ప్రశ్నించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కులపిచ్చితో.. అనుకూల సోషల్ మీడియా ఖాతాల ద్వారా తనపై అసత్య ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు ఆమె ఫిర్యాదు చేశారు. పెద్దల సమ్మతితో.. అందరి సమక్షంలోనే తమ వివాహం జరిగిందని తెలిపారు. తమ అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో పోస్ట్ చేసిన పెళ్లి ఫొటోలను వక్రీకరించి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయడం దారుణమని బుధవారం ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా తన భర్తను ఎదుర్కోలేకే ఇలా వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు. కేటీఆర్‌పై తన భర్త చేసిన ఆరోపణ లకు ఆధారాలు ఉన్నాయని ఇందుజా స్పష్టం చేశారు. తమపై ఆరోపణలు చేస్తున్న వారు కూడా ఆధారాలను బయటపెట్టాలని సవాల్ విసిరారు. సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టుల కారణంగా ఎంతోమంది మహిళలు అవమానాలకు గురవుతున్నారని, సీఎం రేవంత్‌రెడ్డి చొరవ తీసుకుని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కేటీఆర్ 'రామ్ కేటీ', 'కే రామ్' అనే పేర్లతో దుబాయ్ వెళ్లారని, ఆ ప్రయాణంలో ఇద్దరు హీరోయిన్లు సహా నలుగురు ప్రముఖులు ఆయన వెంట ఉన్నారని ఇటీవల బల్మూరి వెంకట్ ఆరోపించడం ఈ వివాదానికి ప్రధాన కారణమైంది. హైదరాబాద్ నుంచి నేరుగా వెళ్తే అందరికీ తెలుస్తుందని, బెంగళూరు, ఢిల్లీ మీదుగా వెళ్లారని, ఇంట్లో అబద్ధాలు చెప్పారని వెంకట్ విమర్శించారు.

కేటీఆర్‌పై తప్పుడు ఆరోపణలు చేయొద్దు

బల్మూరి వెంకట్, అద్దంకిలకు కోర్టు ఆంక్షలు

ప్రజా దీవెన, హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తప్పుడు ఆరోపణలు చేయవద్దంటూ ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, అద్దంకి దయాకర్‌లను హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు ఆదేశించింది. కేటీఆర్ దాఖలు చేసిన రూ.10 కోట్ల పరువు నష్టం దావాపై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఈ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు బుధవారం బీఆర్ఎస్ వర్గాలు ఓ ప్రకటన విడుదల చేశాయి. తనకు డ్రగ్స్‌తో సంబంధం ఉందంటూ.. మహిళలు, సినీ ప్రముఖులతో వ్యక్తిగత సంబంధాలపై సరైన ఆధారాలు లేకుండా వీడియోలు, ఇంటర్వ్యూలు, వార్తా కథనాల ద్వారా దుష్ప్రచారం చేయడం వంటి అంశాలను కేటీఆర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఆరోపణల వల్ల తన ప్రతిష్ఠకు భంగం కలిగిందని పేర్కొన్నారు. విచారణ జరిపిన కోర్టు.. వివాదాస్పద ఆరోపణలకు సంబంధిత కథనాలను, వీడియోలను తొలగించాలని మీడియా సంస్థలను ఆదేశించింది. భవిష్యత్తులోనూ దావాలో ప్రస్తావించిన అంశాలకు సంబంధించి ఎటువంటి కంటెంట్‌ను ప్రచురించవద్దని ఆదేశాలు జారీ చేసింది.

ఆ జూనియర్ లెక్చరర్లను సర్వీసులోకి తీసుకోండి

నకిలీ సర్టిఫికెట్లు సమర్పించారంటూ నియామకాలు రద్దు చేయడం సరికాదు

వారు కాంట్రాక్టు విధానంలో, రెగ్యులర్ సర్వీసులో పదేళ్లకుపైగా పనిచేశారు

ఇంటర్ విద్యాశాఖకు స్పష్టం చేసిన హైకోర్టు

ప్రజా దీవెన, హైదరాబాద్ : కాంట్రాక్టు లెక్చరర్ల సర్వీసును క్రమబద్ధీకరించాక.. అందులో కొందరిని నకిలీ సర్టిఫికెట్లు సమర్పించారంటూ ఇంటర్ విద్యాశాఖ తొలగించడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. వివరణ తీసుకోకుండా, ఎలాంటి విచారణ చేపట్టకుండా నియామకాలను రద్దు చేయడం సరికాదని స్పష్టం చేసింది. సదరు లెక్చరర్లు కాంట్రాక్టు విధానంలో, తర్వాత రెగ్యులర్‌గా పదేళ్లకుపైగా పనిచేశారని గుర్తు చేసింది. కావాలంటే వారిపై శాఖాపరమైన విచారణ జరిపి, చర్యలు తీసుకోవచ్చని స్పష్టంచేసింది. 2023 మే 3న సుమారు 3వేల మందికిపైగా కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్ల సర్వీసును రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. అయితే అందులో కొందరు నకిలీ సర్టిఫికెట్లు సమర్పించారని తేలిందంటూ వారి నియామకాలను (అపాయింట్‌మెంట్‌ను) రద్దు చేస్తూ ఇంటర్ విద్యాశాఖ డైరెక్టర్ ఈ నెల (అక్టోబర్) 1న ఉత్తర్వులు జారీ చేశారు. తమను ఇలా ఏకపక్షంగా తొలగించడం చెల్లదంటూ 35 మంది జూనియర్ లెక్చరర్లు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ కె.శరత్ ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున న్యాయవాదులు ఎం.సురేందర్‌రావు, జీవీఎల్ మూర్తి, ఎం.శ్రీనివాసరావు, ఎన్.రమేశ్ వాదనలు వినిపించారు. కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్ల సర్వీసును క్రమబద్ధీకరించిన సమయంలో.. యూనివర్సిటీల నుంచి తమ సర్టిఫికెట్లు అసలైనవేంటూ లేఖలు తెచ్చి ప్రభుత్వానికి సమర్పించారని ధర్మాసనానికి వివరించారు. వాటిని అంగీకరించిన ప్రభుత్వం సర్వీసును క్రమబద్ధీకరించిందని తెలిపారు. తర్వాత తమ సర్టిఫికెట్లు నకిలీ అంటూ షోకాజ్ నోటీసులు జారీ చేసిందని.. నిజానికి యూనివర్సిటీలకు, ప్రభుత్వానికి మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల్లో నిజం లేదని పేర్కొన్నారు. తెలంగాణ సివిల్ సర్వీసెస్ రూల్స్-1991లోని రూల్ 20 ప్రకారం.. అన్ని డాక్యుమెంట్లు అందజేసి విచారణ జరపాల్సి ఉందని, కానీ తమకు వాదన వినిపించే అవకాశం ఇవ్వకుండా ఏకపక్షంగా తొలగింపు ఉత్తర్వులు జారీచేశారని కోర్టుకు వివరించారు. దీనిపై ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. "సర్టిఫికెట్లు వెరిఫికేషన్, ఇతర షరతులకు లోబడి ఉంటుందని అపాయింట్‌మెంట్ నియామక ఉత్తర్వుల్లో ఉంది. ఇంటర్ విద్య రీజినల్ జాయింట్ డైరెక్టర్(ఆర్జేడీ) కార్యాలయ సిబ్బంది స్వయంగా ఆయా యూనివర్సిటీలకు వెళ్లి పరిశీలన జరిపారు. అక్కడ పిటిషనర్ల రికార్డులు లేవని తేలిన తర్వాత షోకాజ్ నోటీసులు జారీ చేశాం. నకిలీ సర్టిఫికెట్లు సమర్పించి పొందిన ఉద్యోగం మొదటి నుంచే చెల్లదు" అని కోర్టుకు విన్నవించారు.

కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు

డీఏ 3 శాతం పెంపు.. జులై 1 నుంచే వర్తింపు

కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

న్యూఢిల్లీ : దేశంలో పంచాయతీల స్వయం సమృద్ధి, తయారీ రంగానికి ప్రోత్సాహం, ఉద్యోగులు, పెన్షనర్ల సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర మంత్రి వర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఉద్యోగులు, పెన్షన ర్లకు దీపావళి ముందు శుభవార్త చెప్పింది. ఉద్యోగులకు కరువు భత్యం(డీఏ), పెన్షనర్లకు 3% మేర కరువు ఉపశ మనం (డీఆర్) పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది జూలై నుంచి ఈ పెంపు అమల్లోకి వస్తుంది. ఈ నిర్ణయంతో 48.54 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యో గులు, 68.71 లక్షల మంది పింఛనుదారులు (మొత్తం 1.17 కోట్ల మంది) లబ్ధి పొందనున్నారు. ప్రభుత్వ ఖజా నాపై రూ.10,016 కోట్ల భారం పడనుంది. ప్రధాని మోదీ అధ్యక్షతన బుధవారం ఢిల్లీలో సమావేశమైన కేంద్ర క్యాబి నెట్ ఇతర నిర్ణయాలు కూడా తీసుకుంది. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం రూ.7,395 కోట్లతో ప్రధాన మంత్రి వికసిత్ గ్రామ్ స్వరాజ్ యోజన' పథకం అమలు చేయనుంది. రూ.1,857 కోట్లతో ఖేలో ఇండియా క్రీడా సామగ్రి తయారీ పథకం అమలుకు నిర్ణయించింది. 'ప్రధానమంత్రి వికసిత్ గ్రామ స్వరాజ్ యోజన'లో కేంద్రం తన వాటా కింద రూ.4,869 కోట్లు ఇవ్వనుండగా, రాష్ట్రాలు రూ.2,526 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. 2026-27 నుంచి 2030-31 ఆర్థిక సంవత్సరం వరకు ఈ కేంద్ర ప్రాయోజిత పథకాన్ని అమలు చేయనున్నారు. దేశీ యంగా సరుకు రవాణా కంటెయినర్ల తయారీని పెద్ద ఎత్తున పెంచేందుకు 10వేల కోట్లతో 'కంటెయినర్ మాన్యు ఫాక్చరింగ్ ప్రమోషన్ స్కీమ్' అమలుకు నిర్ణయించింది.

వికసిత్ గ్రామ స్వరాజ్ యోజనకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

పథకం అమలుకు రూ.7,395 కోట్ల కేటాయింపు

2.55 లక్షలకు పైగా పంచాయతీలకు ప్రయోజనం

న్యూఢిల్లీ: ప్రధాని వికసిత్ గ్రామ స్వరాజ్ యోజన పథకం తోపాటు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 3 శాతం డీఏ ఇవ్వడం తోపాటు మొత్తం రూ.29,267 కోట్ల విలువైన కీలక అభివృ ద్ధి పథకాలకు కేంద్ర మంత్రివర్గం బుధవారం ఆమోదం తెలిపింది. గ్రామీణ పాలన వ్యవస్థను బలోపేతం చేయడం, పంచాయతీలను స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ప్రధానమంత్రి వికసిత్ గ్రామ స్వరాజ్ యోజన (పీఎం వీజీఎస్ వై) కు ఆమోదం తెలిపింది. ఈ పథకం అమలు కోసం రూ.7,395.55 కోట్ల నిధులను కేటాయించింది. 2026-27 నుంచి 2030-31 వరకు ఐదేళ్లపాటు ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. గ్రామ పంచాయతీలను సమర్థవంతమైన, జవాబుదారీతనంతో కూడిన, ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించిన స్థానిక పాలనా సంస్థలుగా అభివృద్ధి చేయడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

కేంద్రం వాటా రూ.4,869 కోట్లు

ఈ పథకం మొత్తం వ్యయం రూ.7,395.55 కోట్లు కాగాఇందులో కేంద్ర ప్రభుత్వం రూ.4,869.48 కోట్లను భరించనుంది. రాష్ట్రాల వాటా రూ.2,526.07 కోట్లుగా నిర్ణయించారు. కేంద్ర ప్రాయోజిత పథకంగా దీనిని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో అమలు చేయనున్నా రు. గ్రామీణ స్థానికపాలనా సంస్థల పనితీరును మెరుగుపర చడంతోపాటు, గ్రామాల అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు పంచాయతీలకు అవసరమైన సాంకేతిక, పరిపాలనా -సహకారాన్ని అందించనున్నారు. ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా 2.55 లక్షలకు పైగా గ్రామ పంచాయతీలు, సంప్రదాయ స్థానిక సంస్థలకు ప్రయోజనం చేకూరనుంది. గ్రామాల సమగ్ర అభివృద్ధికి సంబంధించి ప్రతి ఏడాద కనీసం 2.55 లక్షల గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక లను రూపొందించేందుకు ఈ పథకం తోడ్పడనుంది. - ఇందుకోసం ఈ-గ్రామ స్వరాజ్ పోర్టలు వినియోగిం చనున్నారు.

స్మిత్ మచ్చర్‌కు అరుదైన గౌరవం

యూఏఈ ఆర్డర్ ఆఫ్ జాయెద్-2 పురస్కారం ప్రదానం

దుబాయ్: గగనతలంలో జరిగిన దాడిలో ప్రయాణికులను కాపాడి నందుకు పై దుబాయ్ పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్ యూఏఈ ప్రభు త్వం అరుదైన గౌరవంతో సత్కరిం చింది. యూఏఈ దేశ అత్యున్నత పౌర శౌర్య పురస్కారాన్ని ప్రదానం చేసి గౌరవించింది. యూఏఈ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్.. కెప్టెన్ స్మిత్ మచ్చర్తో పాటు పై దుబాయ్ సిబ్బంది దిక్ ఫస్ట్ క్లాస్ ఆర్డర్ ఆఫ్ జాయెద్-2ను ప్రదానం చేశారు. ఈ పురస్కారాలను యూఏఈ ఉప ప్రధాన మంత్రి, రక్షణ మంత్రి షేక్ హమాన్ బిన్ మహమ్మద్ బిన్ రషీద్ ఆల్ మక్తూమ్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆధ్యక్ష న్యాయస్థానం అభివృద్ధి, అమరవీరుల వ్యవహారాల డిప్యూటీ చైర్మన్ షేక్ థియాబీ బిన్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్, దుబాయ్ విమానాశ్రయాలు, ఎమిరేట్స్ ఎయిర్లైన్ అండ్ గ్రూప్ ఛైర్మన్ షేక్ అహ్మద్ బిన్ సయీద్ అల్ మక్తూమ్తో పాటు ఇతర ఉన్నతాధికారులు కూడా హాజరయ్యారు. ప్రయాణికులను రక్షించడానికి వారు చేసిన ప్రయత్నాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. యూఏఈ అత్యున్నత పౌర పురస్కారాన్ని బహశాకరించడం పట్ల మచ్చర్తో పాటు ఇతర సిబ్బందికృతజ్ఞత తెలియజేశారు. తమ సేవ, అంకితభావం, నిబద్ధతకు లభించిన గుర్తింపు అయిన ఈ గౌరవాన్ని అందుకున్నందుకు గర్వంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.

హైస్పీడ్ రైళ్లు ఢీ

పట్టాలు తప్పిన బోగీలు 64 మంది ప్రయాణికులు మృతి

స్పెయిన్ లో ఘోర ప్రమాదం దుర్ఘటనపై దర్యాప్తునకు ఆదేశం

టోలెడో: స్పెయిన్లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. రెండు హైస్పీడ్ రైళ్లు ఢీకొని 64 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికిపైగా గాయపడ్డారు. మృతు ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. బుధవారం ఉదయం టోలెడో ప్రావిన్సులో ఈ ప్రమాదం జరిగినట్లు రైలు వ్యవస్థ నిర్వాహక సంస్థ ఏడీఐఎఫ్ వెల్లడించింది. ఘటనాస్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మాద్రిద్ నుంచి సెవిల్లే వైపు వెళ్తున్న రైలును వెనుకనుంచి వచ్చిన మరో రైలు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో బోగీలు పట్టాలు తప్పి, కొన్ని పక్కనున్న వాలులోకి పడి పోయాయి. ప్రమాద సమయంలో రెండు రైళ్లలో కలిపి 540 మంది ప్రయాణి కులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాదం కారణంగా మాద్రిడ్, సియదాద్ రియల్, అందాలూసియా ప్రాంతాల మధ్య హైస్పీడ్ రైళ్ల రాకపోకలను నిలిపివేశా రు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఏడాది జన వరిలో దక్షిణస్పెయిన్లో జరిగిన మరో రైలు ప్రమాదంలో 15 మంది మృతిచెంద గా, తాజా ఘటనతో రైలు భద్రతపై మరోసారి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

కలిసికట్టుగా కరువును కట్టడి

అఖిలపక్ష సమావేశంలో అధికార, విపక్షాల పరస్పర విమర్శలు

కాళేశ్వరం ప్రాజెక్టును వాడుకుంటే పరిస్థితి మెరుగ్గా ఉండేదన్న బీఆర్ఎస్

ఎన్డీఎస్ఏ వద్దన్నందునే బ్యారేజీల్లో నీటిని నిల్వచేయలేదన్న మంత్రి ఉత్తమ్

అన్ని పార్టీల సహకారంతో కరువును ఎదుర్కొంటామన్న డిప్యూటీ సీఎం భట్టి

కరువుపై ప్రభుత్వం వద్ద నిర్దిష్టమైన ప్రణాళిక లేదని బీజేపీ విమర్శ



ప్రజా దీవెన, హైదరాబాద్ : ఎల్నినో ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులపై బుధవారం నిర్వహించిన అఖిల పక్ష సమావేశంలో వాడివేడిగా చర్చ జరిగింది. కరువుకు మీరంటే మీరే కారణమని అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీల నేతలు ఆరోపణలు చేసుకున్నారు. ఎల్నినోపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చైర్మన్గా ఏర్పాటైన క్యాబినెట్ సబ్ కమిటీ బుధవారం సచివాలయంలో అఖిల పక్ష సమావేశాన్ని నిర్వహించింది. భట్టి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిటీ సభ్యులైన మంత్రులు ఉత్తమ్కుమార్రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరితోపాటు కాంగ్రెస్ పార్టీ తరఫున అంజన్కుమార్ యాదవ్, కోదండరెడ్డి, బీఆర్ఎస్ నుంచి సింగిరెడ్డి నిరంజన్రెడ్డి, వినోద్కుమార్, ఎల్.రమణ, బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్రెడ్డి, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ, సీపీఎం కార్యదర్శి జాన్ వెస్లీ, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరామ్, సమాజ్వాదీ పార్టీ నేతల ప్రొ.సింహాద్రి, ఆర్జేడీ నాయకురాలు శోభా యాదవ్, బీఎస్పీ నేత శ్రీరామ్ కృష్ణ, ఆమ్ఆద్మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు హేమ సుదర్శన్ హాజరయ్యారు. బీఆర్ఎస్ నాయకులు వినోద్కుమార్, నిరంజన్రెడ్డి మాట్లాడుతూ... వర్షాకాలంలో కాళేశ్వరం బ్యారేజీల్లో నీటిని నిల్వ చేస్తే ప్రస్తుత కరువు కాలంలో ఉపయోగపడేదని అన్నారు. కాళేశ్వరం నుంచి నీటిని ఎత్తిపోసి, రిజర్వాయర్లలో ఎందుకు నిల్వ చేయలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ విమర్శలను మంత్రి ఉత్తమ్ తిప్పికొట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు బీఆర్ఎస్ హయాంలోనే కూలిందని తెలిపారు. కాళేశ్వరానికి బదులు ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును నిర్మించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. మేడ్డిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల్లో నీటి నిల్వకు ఎన్డీఎస్ఏ అనుమతించలేదని తెలిపారు. అన్ని తప్పులు మీరు చేసి, మమ్మల్ని అంటే ఎలా అని నిలదీశారు. కృష్ణా నీటిని ఎక్కువగా తెలంగాణే వాడుకుందని తెలిపింది. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి తెలంగాణ 127.57 టీఎంసీలు వాడుకోగా, ఏపీ 72.237 టీఎంసీలు వాడుకుందన్నారు. నాగార్జునసాగర్ నుంచి తెలంగాణ 41.908 టీఎంసీలు వాడుకోగా, ఏపీ 17.207 టీఎంసీలు వాడుకుందని చెప్పారు. ఏలేటి మహేశ్వర్రెడ్డి స్పందిస్తూ... ఎన్డీఎస్ఏ ఎక్కడా నీటిని నిల్వ చేయవద్దని చెప్పలేదని స్పష్టంచేస్తూ ఆ సంస్థ నివేదికలోని ఒక పేరాను చదివి వినిపించారు. ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించిందే తప్ప...ఎలాంటి కరు వు సహాయక చర్యలు చేపడుతుందో చెప్పలేదని మండిపడ్డారు.

ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది: భట్టి

ఎల్నినో ప్రభావంతో తెలంగాణలో ఏర్పడిన వర్షాభావ, కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటోందని భట్టి తెలిపారు. కరువు పరిస్థితులపై కేంద్రానికి ఇప్పటికే నివేదిక పంపించామని, అవసరమైతే అఖిలపక్ష ప్రతినిధి బృందాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర మంత్రులను కలిసి రావాల్సిన సహాయంపై విజ్ఞప్తి చేస్తామని చెప్పారు. అన్ని పార్టీల సూచనలను పరిగణనలోకి తీసుకొని ముందుకు వెళ్తామన్నారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. సీపీఎం నేతలు జాన్ వెస్లీ, నంద్యాల నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. సమగ్ర కరువు నివారణ ప్రణాళికను వెంటనే అమలు చేయాలని కోరారు. 365 మండలాలనే ప్రభుత్వం కరువు ప్రాంతాలుగా ప్రకటించిందని, కానీ... రాష్ట్రమంతటా కరువు ఉందని తెలిపారు. రైతులు నష్టపోయిన వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.50 వేలు, ఇతర పంటలకు రూ.30 వేల చొప్పున పరిహారాన్ని చెల్లించాలని.. రైతులు, డ్వాక్రా మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఇచ్చిన రూ.2 లక్షల లోపు పంట రుణాలను మాఫీ చేయాలని కోరారు. రేషన్ కార్డుల ద్వారా ప్రస్తుతం ఇస్తున్న సన్న బియ్యం కోటాను 6 కేజీల నుంచి 12 కేజీలకు పెంచాలని.. కారం, ఉప్పు, కందిపప్పు, చింతపండు, వంటి 8 రకాల సరుకులను పూర్తి ఉచితంగా, పాలు, గుడ్లు, టీపొడి, చక్కెర, కొబ్బరినూనె, గోధుమలు, మినప పప్పు వంటివాటిని సబ్సిడీపై అందించాలని సూచించారు. కరువు నివారణకు కేంద్రం నుంచి నిధులు రాబట్టాలని సీపీఐ నేతలు కూనంనేని, పల్లా వెంకట్రెడ్డి సూచించారు. కౌలు రైతులను గుర్తించి, పంట నష్ట పరిహారం ఇవ్వాలని, 14 రకాల నిత్యావసర వస్తువులను చౌక ధరల దుకాణాల ద్వారా అందించాలని కోరారు. విద్యుత్, నీటి సరఫరా, వ్యవసాయం, నిత్యావసర సరుకుల సమస్యలపై దృష్టి సారించాలని ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సూచించారు.

మీటింగ్ గురించి మీరు చెప్పింది నిజమేనా

బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్లీడర్ హరీశ్రావు

కృష్ణా నీళ్లపై ఉత్తమ్ సమాధానం చెప్పు

అఖిలపక్షంలోనూ మంత్రివి అవే అబద్ధాలు

కృష్ణా నీళ్లను తక్కువ వాడుకున్నది కాంగ్రెస్ సర్కారే

ప్రజా దీవెన, హైదరాబాద్ : కృష్ణా నీటి వినియోగం విషయంలో మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి అబద్ధాలు ప్రచా రం చేస్తూ, తమ తప్పును కప్పి పుచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్లీడర్ హరీశ్రావు విమర్శించారు. 'కేఆర్ఎంబీ మీటింగ్ ఎజెండాలో పేరొన్నది నిజమా? మీ ట్వీట్ నిజమా? సమాధానం చెప్పండి' అంటూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. నీళ్ల వినియోగంపై కేఆర్ఎంబీకి ఒక లెక, తెలంగాణ ప్రజలకు మరో లెక ఎలా చెప్తారు? అని నిలదీశారు. 21వ కేఆర్ఎంబీ సమావేశానికి తెలంగాణ ప్రభుత్వం సమర్పించిన అధికారిక అజెండాలో 2026 సెప్టెంబర్ 21 నాటికి శ్రీశైలం ప్రాజెక్టు నుంచి ఆంధ్రప్రదేశ్ 45.791 టీఎంసీల నీటిని బేసిన్ వెలుపలి ప్రాంతాలకు తరలించగా, తెలంగాణ మాత్రం ఎంజీకేఎల్ ఐఎస్ ద్వారా బేసిన్ పరిధిలోని ప్రాంతాల అవసరాల కోసం కేవలం 10.653 టీఎంసీల నీటిని మాత్రమే వినియోగించినట్టు అజెండాలో పేరొన్న విషయాన్ని ప్రస్తావించారు. ఎజెండాలో ఇలా ఉంటే మీరు మరో లెక చెప్తున్నారు? ఈ రెండింటిలో ఏది నిజం? ఏది తప్పు? అని ప్రశ్నించారు. కేఆర్ఎంబీకి మీ ప్రభుత్వమే సమర్పించిన గణాంకాలు నిజమైతే, మీరు చేసిన ట్వీట్ ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నట్టే కదా అని దెప్పి పొడిచారు. ఉత్తమ్ గారూ కేఆర్ఎంబీని తప్పుదోవ పట్టిస్తున్నారా? ప్రజలను మభ్యపెడుతున్నా రా? అని నిలదీశారు. 'ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మీపై లేదా? కృష్ణా నీళ్లను అతి తకువగా వినియోగించింది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వమే. నీళ్లను ఒడిసి పట్టకుండా కిందకు విడిచిపెట్టి ఇప్పుడు కుంటి సాకులు చెప్తున్నారా?' అని ప్రశ్నించారు.

రైల్ నిలయం వద్ద కదంతొక్కిన కాంగ్రెస్

రైల్వే జీఎం ఆఫీస్కు కాంగ్రెస్ శ్రేణులు

రైళ్లను నడపలేమన్న రైల్వే అధికారులు

రైల్ నిలయం వద్ద ఆందోళన.. ఉద్రిక్తత

మోదీ, షా కుట్ర వల్లే.. : మహేశ్ గౌడ్



ప్రజా దీవెన, హైదరాబాద్ : నవంబరు 1న న్యూఢిల్లీలోని రాంలీలా మైదానంలో ఇండియా కూటమి భారీ బహిరంగ సభ నిర్వహించనున్న దృష్ట్యా దేశ రాజధానికి హైదరాబాద్ నుంచి ప్రత్యేక రైళ్లను నడపాలని కాంగ్రెస్ నేతలు కోరారు. ఈ మేరకు బుధవారం టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో పాటు సుమారు 150 మంది కార్యకర్తలు సికింద్రాబాద్ రైల్ నిలయం సమీపంలో ఉన్న పెట్రోల్ బంకు నుంచి నడుచుకుంటూ రైల్వే జీఎం కార్యాలయానికి వెళ్లారు. రైల్ నిలయం గేటు వద్ద ఆర్పీఎఫ్ పోలీసులు అనుమతి లేకుండా లోపలికి వెళ్లొందని వారిని అడ్డుకున్నారు. అయినప్పటికీ మహేశ్కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు అనిల్కుమార్, వేం నరేందర్రెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీగణేశ్, నవీన్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే దానం తదితర నేతలు రైల్వే జీఎం కార్యాలయంలోకి దూసుకెళ్లిపోయారు. దాంతో అక్కడ కొంత ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో ఢిల్లీకి ప్రత్యేక రైళ్లను నడపలేమని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ శ్రీవాత్సవ నుంచి సందేశం రావడంతో కాంగ్రెస్ నేతలు నిరసనకు దిగారు. మహేశ్కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నేతలంతా రైల్వే జీఎం కార్యాలయం ఎదురుగా మెట్లపై ధర్నా చేపట్టారు. విషయం తెలుసుకున్న ఆర్పీఎఫ్ పోలీసులతోపాటు సివిల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఆందోళనకారుల్ని బయటికి పంపించారు. మహేశ్ కుమార్తో పాటు మంత్రి పొన్నం, ఎమ్మెల్యే శ్రీ గణేశ్, ఇతర ముఖ్య నేతలను పోలీసులు అదుపులోకి తీసుకుని మార్కెట్ పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా స్టేషన్లో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఢిల్లీ వెళ్లడానికి రెండు ప్రత్యేక రైళ్లు కావాలని వారంరోజుల క్రితం దరఖాస్తు చేస్తే ఇన్నిరోజులు కాలయాపన చేసి చివరికి రైళ్లు ఇవ్వలేమని మోసం చేశారని అన్నారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా కుతంత్రంలో భాగంగానే రైల్వే జీఎం రైళ్లను ఇవ్వడానికి నిరాకరించారని ఆరోపించారు.

నిర్వహణ పరిమితుల వల్లే..: రైల్వే శాఖ

ఢిల్లీకి ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేయకపోవడానికి నిర్వహణ పరిమితులే కారణమని దక్షిణమధ్య రైల్వే ఓ ప్రకటనలో వివరణ ఇచ్చింది. సికింద్రాబాద్ నుంచి న్యూఢిల్లీకి రైలు లభ్యత, సమగ్ర కార్యాచరణ ప్రణాళిక, తగిన రేక్(కోచ్ల సముదాయం), లోకోమోటివ్లు, సిబ్బంది, నిర్వహణ ఏర్పాట్లు చేయడానికి కొంత సమయం పడుతుందని సీపీఆర్ఓ శ్రీధర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆర్నబ్ అలజడి

ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాలు అతలాకుతలం

చేతికి వచ్చే దశలోని వరి లక్షలాది ఎకరాల్లో నీటిమునక

3.08 లక్షల హెక్టార్లు దెబ్బతిన్నట్టు ప్రాథమిక అంచనా

విద్యుదాఘాతం, చెట్లు, స్తంభాలు పడి 9 మంది మృతి

ప్రజా దీవెన, అమరావతి : కుండపోత వానలతో, రాకాసి గాలుల బీభత్సంతో రాష్ట్రాన్ని కకావికలం చేసిన అతి తీవ్ర తుఫాన్ 'ఆర్నబ్' బుధవారం యానాం– నరసాపురం మధ్య పల్లెపాలెం (వశిష్ఠ గోదావరి) వద్ద తీరం దాటింది. ఆ సమయంలో గంటకు 150 కిలోమీటర్ల వేగంతో వీచిన పెనుగాలులతో శివమెత్తినట్టు భారీ వృక్షాలు ఊగి రహదారులపై పడ్డాయి. తుఫాను తీరం దాటే సమయంలో విశాఖలో 31 సెంటీమీటర్ల వర్షం పడింది. ఎడతెరిపి లేని వానలతో వాగులు, గెడ్డలు పొంగి రహదారులను ముంచెత్తడంతో ఉత్తరాంధ్ర అతలాకుతలం అయింది. శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం బుడుమూరు సమీపంలోని పెద్దగెడ్డ పొంగి ప్రవహించడంతో, సుమారు 40 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. విలయ ఘోషను వినిపిస్తూ.. ఉభయ గోదావరి జిల్లాలను ఈదురుగాలులు అతలాకుతలం చేశాయి. గాలుల ధాటికి 33 వేల కొబ్బరి చెట్లు మేకమేడల్లా కూలిపోయాయి. 16 వేల విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో 'గోదావరి' జిల్లాల్లోని చాలా ప్రాంతాలు అంధకారంలోకి వెళ్లిపోయాయి. ఇళ్లలో ఉన్న, పనుల మీద బయటకు వచ్చిన తొమ్మిది మంది విద్యుదాఘాతానికి, చెట్లు కూలి మరణించారు. వరి పైరు భారీ వర్షాలు, పెను గాలులతో చావలా నేలవాలింది. 3 లక్షలకు పైగా హెక్టార్లలో వరి పంట దెబ్బతిన్నట్టు అధికారులు ప్రాథమికంగా అంచనావేశారు. ఎక్కడికక్కడ రహదారులపై చెట్లు పడిపోవడంతో ఉత్తరాంధ్రలో రవాణా స్తంభించింది. రైల్వే ట్రాకులు దెబ్బతినడంతో పలు రైళ్లను రద్దు చేశారు. భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బుధవారం 40కి పైగా విమాన సర్వీసులు రద్దయ్యాయి.

అన్నదాతకు అపార కష్టం..

ఆర్నబ్ ప్రభావంతో కురిసిన భారీవర్షాలతో అన్నదాతకు అపార నష్టం వాటిల్లింది. తుఫాను కారణంగా.. విజయనగరం జిల్లాలోని వాగులు, గెడ్డలు, నదులు పొంగిపొర్లడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వరి పంటలు నీట మునగడంతో పాటు ఈదురు గాలులకు నేలకొరిగాయి. 496 ఫీడర్లలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. భోగాపురం మండలం రావాడ వద్ద రోడ్డు కొట్టుకుపోయింది. విజయనగరంలోని అయ్యన్నపేట విద్యుత్ సబ్‌స్టేషన్‌లోకి భారీగా వరద నీరు చేరింది. బొండపల్లి మండలం వెదురువాడ, కొవ్వాడపేట, బొండపల్లి, గొట్లాం గ్రామాల్లో పంటలు నీట మునిగాయి. గరివిడి మండలంలో రేగటి, శివరాం, నడిపేనపేట తదితర ప్రాంతాలు జలమయమయ్యాయి. గజపతినగరం మండలంలో చంపావతి నది ఉధృతికి మర్రివలస వద్ద రాకపోకలు నిలిచిపోయి, 5 గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాజాం ప్రాంతంలో సారధిగెడ్డ, ఇతర వాగులు ఉధృతంగా ప్రవహించడంతో వరి పంటలు నేలకొరిగాయి. శ్రీకాకుళం జిల్లాలో గెడ్డలు, వాగులు పొంగిపొర్లడంతో వేలాది ఎకరాల్లో వరి, కూరగాయలు, ఉద్యాన పంటలు నీటమునిగాయి. ఉద్దానం ప్రాంతంలో కొబ్బరి చెట్లు విరిగిపోయాయి. పార్వతీపురం మన్యం ఏజెన్సీలో వాగులు, వంకలు ఉప్పొంగడంతో పంటలు ముంపునకు గురయ్యాయి. విశాఖ జిల్లాలో పంటలకు నష్టం వాటిల్లింది.

ధర్నాచౌక్ ఎత్తేసినవాళ్లు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటమా?

ఇప్పటికైనా బావ, బావమరుదులు భాష, తీరు మార్చుకోవాలి

ఢిల్లీలో నిరసనను అడ్డుకుంటున్నోళ్లు ఇక్కడ పాదయాత్రలు చేస్తారా?

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ప్రజా దీవెన, హైదరాబాద్ : ప్రజాస్వామ్యం, నిరసన తెలిపే హక్కుల గురించి మాట్లాడుతన్న బీఆర్ఎస్ నేతలు గతంలో తమ పాలనలో అనుసరించిన విధానాలను ఒకసారి గుర్తు చేసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ధర్నాలు, నిరసనలకు అవకాశం లేకుండా ఇందిరాపార్క్‌లో ధర్నాచౌక్‌ను ఎత్తేసిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంద ని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొచ్చాక ధర్నా చౌక్‌ను పునరుద్ధరించిందని, ప్రజలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరిచే అవకాశం కలిగించిందని చెప్పారు. నిరసనలను వ్యక్తపరిచినవారిని అణిచివేయించిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు తమపై విమర్శలు చేయడం ఎంత వరకు సమంజసం? అని ప్రశ్నించారు.

ప్రధాన ప్రతిపక్షంగా చెప్పుకొనే బీఆర్ఎస్ నాయకులు, బావా–బావమరుదులు తాము మాట్లాడే భాషను, తీరును మార్చుకోవాలని హితవు పలికారు. తన పుట్టినరోజు సందర్భంగా బుధవారం సచివాలయంలో గ్రూప్–1, కానిస్టేబుల్, ఎస్సై, తదితర పోస్టులకు పోటీపడే అభ్యర్థుల కోసం 'పీఎన్ఆర్ యువనేస్తం' పేరుతో ఉచిత ఆన్‌లైన్ శిక్షణ కార్యక్రమాన్ని పొంగులేటి ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరులతో మంత్రి మాట్లాడారు. నవంబరు 2న హైదరాబాద్‌లో బీజేపీ అగ్రనేత, కేంద్ర మంత్రి అమిత్ షా పాదయాత్ర చేయనున్నారనే విషయమ్మీద స్పందిస్తూ ఢిల్లీలో నిరసనలకు ఆటంకాలు కలిగిస్తున్న వారే రాష్ట్రంలో పాదయాత్రలు చేపడుతున్నాయని ఎద్దేవా చేశారు. సర్ ప్రక్రియతో ప్రజల ఓటు హక్కును తొలగిస్తున్నారని, ఓటు హక్కు పరిరక్షణ కోసం చేపట్టిన ఆందోళనల్లో భాగంగా ఢిల్లీలో 1న భారీ ర్యాలీ నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ, ఇండి కూటమి పిలుపునిచ్చాయన్నారు. ఈ కార్యక్రమానికి వెళ్లేందుకు రైలు బోగీలను కేటాయించాలని కోరినా కేంద్రం అనుమతులివ్వలేదని విమర్శించారు. కాగా పీఎసఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 'పీఎసఆర్ యువనేస్తం' పేరుతో ఆన్‌లైన్ విధానంలో ఎంతమందికైనా ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఆర్సీ ఎగ్జామ్స్ సంస్థ సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు బుధవారం నుంచి ఏడాది పాటు శిక్షణ అందుబాటులో ఉంటుందన్నారు. అవసరమైతే శిక్షణ కాలాన్ని పొడిగిస్తామని చెప్పారు.

త్వరలో మరో 15వేల ఉద్యోగాలు

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 72వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, త్వరలో మరో 15వేల ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్టు పొంగులేటి వెల్లడించారు. భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగాల భర్తీకి సంబంధించి నోటిఫికేషన్లు వెలువడుతాయని చెప్పారు. కాగా దీపావళి పండుగను పురస్కరించుకుని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించేందుకు సీఎం రేవంత్ సమ్మతించారని మంత్రి తెలిపారు. రేవంత్‌ను కలిసిన సమయంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశం చర్చకు వచ్చిందని చెప్పారు. కాగా, తన జన్మదినం సందర్భంగా మంత్రి పొంగులేటి బుధవారం సీఎం రేవంత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పొంగులేటికి.. రేవంత్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి, పుష్పగుచ్ఛంతో సత్కరించారు.

బ్యాలెట్ లోనూ కాంగ్రెస్‌కు పరాభవం

కాంగ్రెస్‌పై ప్రధాని మోడీ సెటైర్లు

ఎమ్మెల్సీ ఫలితాలపై ఎమోజీలతో పోస్ట్

4 రాష్ట్రాల్లో 28 సీట్లకు ఎన్నికలు

ఒక్కటీ గెలవని హస్తం పార్టీ..

కర్ణాటకలో ఎదురుదెబ్బ

వారణాసిలో బీజేపీకి షాక్..

రెండు సీట్లు ఎస్పీ ఖాతాలోకి



న్యూఢిల్లీ: నాలుగు రాష్ట్రాల్లో 28 ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల ఫలితాలు బుధవారం విడుదల య్యాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క చోటా విజయం సాధించలేక "పోయింది. వారు అధికారంలో ఉన్న కర్ణాటకలోనూ ఎదురుదెబ్బ తగిలింది. తాజా ఫలితాలను ఉటంకిస్తూ ప్రధాని మోడీ కాంగ్రెసైపై ఛలోక్తులతో విరుచుకుపడ్డారు. ఓట్లో చోరీ, సర్ర్ ఆందోళనల నేపథ్యంలో, బ్యాలెట్లోనూ కాంగ్రెస్కు జీరో సీట్లే అంటూ ఎద్దేవా చేశారు. ఎమోజీలతో తనదైన శైలిలో ప్రధాని స్పందించారు. నాలుగు ప్రధాన రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్, కర్ణాటకలలోని 28 ఎమ్మెల్సీ స్థానాలకు బ్యాలెట్ పత్రాల ద్వారా ఎన్నికలు జరిగాయి. అయితే, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎన్ని సీట్లు గెలుచుకుందో ఊహించండి? అంటూ ప్రశ్నించారు.

కర్ణాటకలో కాంగ్రెస్కు ఒక్క సీటూ లేదు

కర్ణాటక శాసన మండలికి జరిగిన 1 స్థానాల ఎన్నికల్లో బిజెపీ –జనతాదళ్ (సెక్యులర్) కూటమి 4 స్థానాలనూ గెలుచుకుంది. బీజేపీ 3 స్థానాల్లో విజయం సాధించగా, దాని మిత్రపక్షమైన జేడీ(ఎస్) బెంగళూరు ఉపాధ్యాయ నియోజకవర్గాన్ని కైవసం చేసుకుంది. కాంగ్రెస్ నాలుగు స్థానాల్లోనూ ఓటమి పాలైంది. ఈ ఫలితాలతో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెసు మండలి ఎన్నికల్లో గట్టి ఎదురుదెబ్బ తగిలింది.

వారణాసిలో బీజేపీకి ఎదురుదెబ్బ

ఉత్తరప్రదేశ్లో ఉపాధ్యాయులు, పట్టభద్రుల కోసం రిజర్వ్ చేసిన 11 స్థానాలలో 9 స్థానాలకు ఫలితాలు వెలువడగా.. బీజేపీ 6 స్థానాలను గెలుచుకోగా, సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) 3 స్థానాలను కైవసం చేసుకుంది. వారణాసి ఉపాధ్యాయ నియోజకవర్గాన్ని సమాజ్‌వాదీ పార్టీ కైవసం చేసుకుంది. ఆ పార్టీ అభ్యర్థి లాల్ బిహారీ యాదవ్ విజయం సాధించారు. దీంతో ప్రధాని మోడీ ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసిలో బీజేపీకి రాజకీయంగా ఎదురుదెబ్బ తగిలింది. ఆగ్రా ఉపాధ్యాయ నియోజకవర్గంలోనూ సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థి విజయం సాదించారు. హోరాహోరీగా జరిగిన ఎన్నికల్లో గోరఖ్ పూర్లో బీజేపీ 307 ఓట్ల స్వల్ప తేడాతో విజయం సాధించింది. ధ్రువ్ త్రిపాఠి వరుసగా నాలుగోసారి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు.

జన సురాజ్కు తొలి విజయం

బీహార్ శాసన మండలిలోని 8 స్థానాలలో ఆరింటి ఫలితాలు వెలువడ్డాయి. పాట్నా గ్రాడ్యుయేట్ల స్థానంలో జనతా దళ్యునైటెడ్) అభ్యర్థి నీరజ్ కుమార్ విజయం సాధించగా, కోసి గ్రాడ్యుయేట్లనియోజకవర్గంలో బీజేపీకి చెందిన ఎన్.కె. యాదవ్ వరుసగా మూడోసారి విజయం సాధించారు. తిర్హుత్ గ్రాడ్యుయేట్ల నియోజకవర్గంలో వంశీధర్ తన ఆధిక్యాన్ని కొనసాగించారు. మండలి ఎన్నికల్లో జన సురాజ్ పార్టీ తొలిసారి విజయం సాధించింది. దర్భంగా ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఆ పార్టీ అభ్యర్థి సురేశ్ ప్ర సాద్ రాయ్ గెలుపొందారు. దీంతో ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన సురాజ్ పార్టీకి శాసన మండలిలో ప్రాతినిధ్యం లభించింది. తిర్హుట్ ఉపాధ్యాయ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి నరేంద్ర ప్రసాద్ సింగ్ విజయం సాధించారు. పాట్న ఉపాధ్యాయ నియోజకవర్గం లో ఆర్జేడీ అభ్యర్థి సంజీవ్ కుమార్ విజయం సాధించాడు.

మహాయుత-అఘాడీ మధ్య పోటీ

మహారాష్ట్ర శాసన మండలిలోని 5 స్థానాలలో 4 స్థానాలకు ప లితాలు వెలువడ్డాయి. అధికార ఎన్డీఏ కూటమి (మహాయాతి) 2స్థానాలను గెలుచుకోగా, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి (ఎంవీఏ) మరో 2 స్థానాలను కైవసం చేసుకుంది. శరది పవారి వర్గం ప్రుణె, ఔరంగాబాద్ గ్రాడ్యుయేట్లలో ఆధిక్యంలో ఉండగా, పుణె, నాగపూర్ టీ. చర్స్ నియోజకవర్గంలో బీజేపీ ముందున్నది. అమరావతి టీచర్స్ లో శివసేన విజయం ముంగిట నిలిచింది.

నామం నమోదుకు కట్ ఆఫ్ డేట్ కుదరదు

సర్ ప్రక్రియపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

పేర్ల నమోదుకు కటాఫ్ గడువు పెట్టొద్దు

ఈసీ తీరుపై సుప్రీం ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: దేశ రాజధాని నగరం ఢిల్లీలో ఓటర్ల ప్రత్యేక విస్తృత పునర్విచారణ (ఎస్ఐఆర్)పై దాఖలైన పలు పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. ఎన్నికల సంఘం ఫారం 6, 7, 8 లను మార్చజాలదని స్పష్టం చేసింది. ఇప్పటికే ఓటర్ల జాబితాలో ఉన్న వ్యక్తులను, వారి పేర్లను తిరిగి నమోదు చేసుకోవడానికి ఫారం 6 ఎందుకు నింపమని అడుగుతున్నారని ప్రశ్నించింది. ఫారం 6 కొత్త ఓటర్ల కోసం ఉద్దేశించబడింది అని గుర్తుచేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం. ఫారం 6, 7, 8 అనేవి నిర్దేశిత ఫార్మాట్లని, వాటిని మార్చలేమని పేర్కొన్న ది. జస్టిస్ జయమాల్య వాగ్చి, వీ మోహన కూడా సభ్యులుగా ఉన్న ఈ ధర్మాసనం.. సమీప భవిష్యత్తో జాతీయ రాజధానిలో ఎలాంటి ఎన్నికలు జరగనప్పుడు, అక్టోబర్ 30వ తేదీని గడువుగా పెట్టాలని ఎన్నికల సంఘం ఎందుకు పట్టుబడుతోందని కూడా ప్రశ్నిం చింది. పేర్ల పునర్నమోదు కోసం గడువు తేదీని నిర్ణయించవద్దు అని ధర్మాస నం సూచించింది. వివిధ కారణాల వల్ల తమ ఓటర్ల నమోదు పత్రాలను సమ ర్పించలేని ఓటర్ల కోసం ఒక సరళమైన పరిష్కారాన్ని రూపొందించాలని న్యాయమూర్తులు ఎన్నికల సంఘాన్ని కోరారు. గతంలో ఓటర్ల జాబితాలో ఉన్న వ్యక్తి పేరు ఇప్పుడు లేకపోతే, వారిని కొత్త ఓటర్లుగా వర్గీకరించకుండా, వారి నిర్దిష్ట పరిస్థితికి అనుగుణంగా ఒక పరిష్కారాన్ని కనుగొనాలని ధర్మాసనం పేర్కొంది.ఓటర్లు దరఖాస్తులు సమర్పించే వరకు ఎన్నికల సంఘం వేచి ఉండక కూడదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. దానికి బదులుగా ఓటర్లను నేరుగా సంప్రదించడానికి ప్రయత్నాలు చేయాలని సూచించారు. పాఠం–6, 8 ద్వారా దరఖాస్సులను స్వీకరించే ప్రక్రియను కొనసాగించాలని, అత్యంత సరళమైన పరిష్కారాన్ని అవలంబించాలని ఆయన ఈసీకి సూచించారు. కాగా, దరఖాస్తుల సమర్పణకు గడువును పొడిగించడానికి ఎన్నికల సంఘం సుముఖత వ్యక్తం చేసింది.

రైళ్లలో రాత్రివేళ చార్జింగ్ బంద్!

రాత్రి 11 నుంచి ఉదయం 5 గం. వరకు ఆంక్షలు

భద్రత కారణాల దృష్ట్యా కీలక చర్యలు

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు .. రైల్వే బోర్డు కీలక నిర్ణయం



ముంబై: రైళ్లలో ప్రయాణికుల భద్రత దృష్ట్యా రైల్వే బోర్డు కీలక ఆదేశాలు జారీ చేసింది. రాత్రి 11 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు బోగీల్లోని మొబైల్, ల్యాప్‌టాప్ ఛార్జింగ్ పాయింట్లను నిలిపివేయాలని అన్ని రైల్వే జోన్లను ఆదేశించింది. ఈ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, నిర్లక్ష్యం వహించవద్దని స్పష్టం చేసింది. ఇటీవల ముంబయి లోకల్ రైలులో ఛార్జింగ్ పెడుతుండగా ఓ ప్రయాణికుడి పవర్ బ్యాంక్ పేలిపోవడంతో బోగీ అంతా పొగ వ్యాపించింది. ఇలాంటి ఘటనల నేపథ్యంలో రైల్వే బోర్డు అప్రమత్తమైంది. రాత్రి వేళ ప్రయాణికులు నిద్రలో ఉండటంతో ఛార్జింగ్ పరికరాలు వేడెక్కినా, షార్ట్ సర్క్యూట్ జరిగినా వెంటనే గుర్తించడం కష్టమవుతుంది. దీంతో అగ్నిప్రమాదాలు జరిగే ప్రమాదం ఉంది. ఛార్జింగ్ పాయింట్లను నిర్దీత సమయంలో నిలిపివేసేలా సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని బోర్డు సూచించింది. నిబంధనల అమలుపై అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించింది. రాత్రిపూట ఛార్జింగ్పై ఆంక్షలు 2014 నుంచే ఉన్నప్పటికీ, తాజా ఘటన నేపథ్యంలో వాటిని మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలని నిర్ణయించింది.

ఇజ్రాయెల్‌లో హంగ్!

ప్రధాని నెతన్యాహుకు ఎదురుదెబ్బ

అధికారానికి దూరంగా పాలక కూటమి

ప్రతిపక్ష నేత ఐసెన్ కాటకూ మెజారిటీ కష్టమే

కీలకంగా మారనున్న అరబ్ పార్టీల మద్దతు

న్యూఢిల్లీ : ఇజ్రాయెల్ పార్లమెంటు ఎన్నికలు ఆ దేశ రాజకీయాలను మరోసారి అనిశ్చితిలోకి నెట్టాయి. ప్రధానమంత్రి బెంజమిన్ నెత న్యాహు నేతృత్వంలోని అధికార కూటమికి స్పష్టమైన మెజారిటీ దక్కకపోగా, ఆయనను గద్దె దించాలని ప్రయ త్నిస్తున్న ప్రతిపక్ష కూటమి కూడా ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన బలాన్ని సాధించలేకపోయింది. మంగళవారం జరిగిన ఎన్నికల అనంతరం వెలువడుతున్న ప్రాథమిక ఫలితాలు, ఎగ్జిట్ పోల్స్ అంచనాలు దేశంలో హంగ్ పరిస్థితి నెలకొనే అవకాశాలను సూచిస్తున్నాయి. దీంతో తదుపరి ప్రభుత్వం ఎవరితో ఏర్పడుతుంది? నెతన్యాహు మరోసారి అధికారాన్ని నిలబెట్టుకుంటారా? లేక ప్రతిపక్షాలు ఏకమై కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయా? అన్నది ఆసక్తికరంగా మారింది. ఇజ్రాయెల్ పార్లమెంటు అయిన నెస్సెట్లో మొత్తం 120 స్థానాలు ఉన్నాయి. ప్రభుత్వం ఏర్పాటు ఏర్పాటు చేయాలంటే కనీసం 61 మంది సభ్యుల మద్దతు అవసరం. అయితే ఇప్పటివరకు అందుబాటులోకి వచ్చిన ఓట్ల లెక్కింపు వివరాల ప్రకారం ఏ కూటమికీ ఈ సంఖ్య చేరువలో స్పష్టమైన ఆధిక్యం కనిపించడం లేదు. నెతన్యాహు నేత త్వంలోని లికుడ్ పార్టీ అతిపెద్ద పార్టీగా నిలిచే అవకాశాలున్న ప్పటికీ, దాని మిత్రపక్షా లన్నింటినీ కలుపుకున్నా మెజారిటీ సాధించడం సవాలుగా మారింది. మరోవైపు మాజీ సైనికాధికారి గాడి ఐసెన్కాటీ నేత త్వంలోని ప్రతిపక్ష శిబిరం కూడా ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీ సంపాదించలేకపోయింది.

కీలకంగా అరబ్ పార్టీలు

ఈ ఎన్నికల్లో అరబ్ పార్టీల ప్రదర్శన కీలకంగా మారింది. ప్రాథమిక అంచనాల ప్రకారం అరబ్ అధిక్య పార్టీలకు గణనీయమైన స్థానాలు దక్కే అవకాశాలున్నాయి. దీంతో ప్రభుత్వ ఏర్పాటులో వాటి మద్దతు నిర్ణయాత్మకంగా మారవచ్చు. ఐసెస్ కాట్ నేత త్వంలోని ప్రతిపక్ష కూటమి మెజారిటీ సాధించాలంటే అరబ్ పార్టీలతో ఏదో ఒక రూపంలో సహకారం అవసరమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. అయితే అరబ్ పార్టీల మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేయడంపై ఇజ్రాయెల్ రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలున్నాయి. అరబ్ పార్టీలపై ఆధారపడే ప్రభుత్వానికి మద్దతు ఇవ్వబోమని నెతన్యాహు స్పష్టం చేశారు. తమ దేశానికి బలమైన, మితవాద జాతీయవాద ప్రభుత్వం అవసరమని ఆయన పేర్కొన్నారు. మరోవైపు ఐసెస్జాతీయ ఐక్యతకు ప్రాధాన్యమిస్తూ, నెతన్యాహుకు ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తామని సంకేతాలిచ్చారు. అయితే ఆయనతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్న కొన్ని పార్టీలకు అరబ్ పార్టీలతో పొత్తు విషయంలో అభ్యంతరాలుండటం ప్రతిపక్షానికి ఇబ్బందిగా మారింది.

నెతన్యాహుకు ఎదురైన సవాళ్లు

ఈ ఎన్నికలు నెతన్యాహు నాయకత్వానికి కీలక పరీక్షగా నిలిచాయి. 2023 అక్టోబరు 7న హమాస్ దాడుల అనంతరం గాజా, లెబనాన్, ఇరాన్ తదితర ప్రాంతాల్లో చోటుచేసుకున్న యుద్ధ పరిణామాలు. దేశ భద్రత బండీల సమస్య, సైనిక సేవ నుంచి అల్ట్రా ఆర్థడాక్స్ క్స్ దులకు మినహాయింపులు, న్యాయవ్యవస్థ స్వతంత్రత వంటి అంశాలు ఎన్నికల్లో ప్రధాన చర్చనీయాంశాలయ్యాయి. యుద్ధ నిర్వహణ, ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో నెలకొన్న అసంత ప్తి నెతన్యాహు కూటమి విజయావకాశాలను ప్రభావితం చేసినట్లు విశ్లేషణలు వెలువడుతున్నాయి. అయితే ఆయన రాజకీయ భవిష్యత్తుకు పూర్తిగా తెరపడినట్లు చెప్పలేని పరిస్థితి ఉంది. మరోవైపు ఈ ఎన్నికల్లో ఓటింగ్ శాతం 77.7కు చేరింది. 1999 తర్వాత అత్యధిక ఓటింగ్ నమోదైన ఎన్నికలుగా ఇవి నిలిచాయి. యుద్ధాల ప్రభావం, భద్రతాపరమైన ఆందోళనలు, ప్రభుత్వ పనితీరుపై ప్రజల అభిప్రాయాలు ఓటింగ్ ప్రతిబింబించాయి. అయితే అధిక పోలింగ్ నమోదైనా స్పష్టమైన మెజారిటీ రాకపోవడం ఇజ్రాయెల్ రాజకీయాల్లో నెలకొన్న విభజనను వెల్లడిస్తోంది.

కొత్త ప్రభుత్వ ఏర్పాటుపై ఉత్కంఠ

తుది ఫలితాలు వెల్లడైన తర్వాత ప్రభుత్వ ఏర్పాటుపై అసలు పోరు మొదలుకానుంది. ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జాగ్ వివిధ పార్టీలతో సంప్రదింపులు జరిపి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగల అవకాశమున్న నాయకుడికి ఆ బాధ్యత అప్పగించనున్నారు. అతను నిర్దేశించిన గడువులో మెజారిటీ మద్దతును కూడగట్టాల్సి ఉంటుంది. ఏ నాయకుడూ అవసరమైన మద్దతును సాధించలేకపోతే ప్రత్యామ్నాయ ప్రయత్నాలు, మరిన్ని రాజకీయ సంప్రదింపులు తప్పవు. చివరికి ప్రభుత్వ ఏర్పాటులో ప్రతిష్ఠంభన కొనసాగితే ముందస్తు ఎన్నికలకు వెళ్లే అవకాశాన్ని కూడా తోసిపుచ్చలేరు. ప్రస్తుతం వెలువడుతున్న ఫలితాలు ప్రాథమిల "మైనవే కావడంతో తుది స్థానాల సంఖ్యలో మార్పులు చోటుచేసుకోవచ్చు. అయినప్పటికీ, ఈ ఎన్నికలు నెతన్యాహుకు తక్షణ రాజకీయ సవాలును విసరాయి. ప్రతిపక్షానికి కూడా అధికారం దక్కడం సులభం కాదని స్పష్టమవుతోంది. రాబోయే రోజుల్లో చిన్న పార్టీల మద్దతు, అరబ్ పార్టీల వైఖరి, కూటముల మధ్య జరిగే చర్చలే ఇజ్రాయెల్ తదుపరి ప్రభుత్వ భవిష్యత్తును నిర్ణయించనున్నాయి.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

మలక్‌పేట యశోద ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స

85 ఏళ్ల వృద్ధుడికి లాప్రోస్కోపిక్ పద్ధతిలో పిత్తాశయ శస్త్రచికిత్స విజయవంతం

22 మి.మీ. రాయి గుర్తింపు.. ప్రత్యేక వైద్య పరీక్షల అనంతరం చికిత్స



ప్రజా దీవెన, కోదాడ: యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో 85 ఏళ్ల వృద్ధుడికి లాప్రోస్కోపిక్ పద్ధతిలో పిత్తాశయ శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. చిలుకూరుకు చెందిన పి. పుల్లయ్య కొంతకాలంగా జ్వరం, కడుపునొప్పితో బాధపడుతుండగా, సమగ్ర వైద్య పరీక్షల ద్వారా ఆయన అనారోగ్యానికి గల కారణాలను గుర్తించి శస్త్రచికిత్స చేసినట్లు వైద్యులు వెల్లడించారు. కోదాడలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ గుత్తా శశిధర్‌రెడ్డి పర్యవేక్షణలో, కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ వెంకటేశ్ శ్రీపతి ఆధ్వర్యంలో నిర్వహించిన చికిత్స వివరాలను వెల్లడించారు.

పిత్తాశయంలో 22 మి.మీ. రాయి గుర్తింపు

85 ఏళ్ల వయస్సు ఉన్న పుల్లయ్య జ్వరం, కడుపునొప్పితో పాటు మధు మేహం, రక్త పోటు తో బాధపడుతూ పలు ఆసుపత్రులను సంప్రదించినప్పటికీ, ఆయన సమస్యకు స్పష్టమైన కారణం తెలియలేదని వైద్యులు తెలిపారు. అనంతరం మలక్‌పేట యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి వచ్చిన ఆయనకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో పిత్తాశయంలో 22 మిల్లీమీటర్ల పరిమాణంలో రాయి ఉన్నట్లు గుర్తించారు. అదేవిధంగా పెద్దపేగు ప్రాంతానికి దట్టంగా అలుముకున్న ఓమెంటం అనే కొవ్వు కణజాలాన్ని కూడా గుర్తించినట్లు వైద్యులు వివరించారు. రోగి వయస్సు, ఆరోగ్య పరిస్థితి, సమస్యలోని సంక్లిష్టతను పరిగణనలోకి తీసుకొని అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం శస్త్రచికిత్సకు సిద్ధం చేసినట్లు తెలిపారు. లాప్రోస్కోపిక్ పద్ధతిలో విజయవంతంగా శస్త్రచికిత్స వృద్ధాప్యంలో శస్త్రచికిత్స నిర్వహించడం వైద్యపరంగా ప్రత్యేక శ్రద్ధతో కూడుకున్నప్పటికీ, వైద్య బృందం సమన్వయంతో పుల్లయ్యకు లాప్రోస్కోపిక్ కొలిసిస్టెక్టమీ (పిత్తాశయాన్ని తొలగించే శస్త్రచికిత్స) విజయవంతంగా నిర్వహించినట్లు వెల్లడించారు. ఆధునిక వైద్య సదుపాయాలు, ప్రత్యేక పరీక్షలు, వైద్యుల పర్యవేక్షణతో ఆయనకు అవసరమైన చికిత్స అందించినట్లు పేర్కొన్నారు. పలు ఆసుపత్రులను సంప్రదించినా తన సమస్యకు పరిష్కారం లభించని పరిస్థితుల్లో యశోద ఆసుపత్రి వైద్యులు తనకు విజయవంతంగా శస్త్రచికిత్స చేసి ఉపశమనం కలిగించారని పుల్లయ్య తెలిపారు. వైద్యుల చికిత్స తనకు పునర్జన్మ ప్రసాదించినట్లుగా ఉందని భావోద్వేగంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గుత్తా శశిధర్‌రెడ్డి, కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ వెంకటేశ్ శ్రీపతి శస్త్రచికిత్సకు సంబంధించిన వివరాలను శస్త్ర చికిత్స అనంతరం ఆరోగ్యం గా ఉన్న పుల్లయ్య తో కలిసి మీడియాకు వెల్లడించారు. వృద్ధాప్యంలో ఎదురయ్యే సంక్లిష్ట ఆరోగ్య సమస్యలను గుర్తించేందుకు సమగ్ర వైద్య పరీక్షలు, సరైన నిర్ధారణ, అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణ ఎంతో కీలకమని ఈ కేసు తెలియజేస్తోందని వివరించారు. జ్వరం చలి తో కడుపు నొప్పి తో బాధ పడే వారు నిర్లక్ష్యం చేయకుండా వైద్య పరీక్షలు చేయించు కోవాలనీ సూచించారు. ఈ సమావేశం లో కోదాడ ప్రముఖ వైద్యులు డా శ్రీని వాస్ రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ వాసు కిరణ్ రెడ్డి, పుల్లయ్య కుటుంబ సభ్యులు సిబ్బంది ఉన్నారు.

చిత్తలూరులో విజయవంతమైన మెగా ఉచిత కంటి వైద్య శిబిరం



శాలిగౌరారం : పేద ప్రజలతో పాటు అన్ని వర్గాల సంక్షేమం కోసం లయన్స్ క్లబ్ విశేష కృషి చేస్తోందని శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరు శంకర్ రెడ్డి అన్నారు. శాలిగౌరారం మండలం చిత్తలూరు గ్రామంలో శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, సూర్యాపేట లయన్స్ ఆసుపత్రి సహకారంతో బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. తన తల్లిదండ్రులు స్వర్గీయ పాదూరు మేఘమ్మ – అనంతరెడ్డిల జ్ఞాపకార్థం మార్కెట్ చైర్మన్ పాదూరు శంకర్ రెడ్డి – మంజుల దంపతులు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 220 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 65 మందికి ఉచితంగా కళ్లద్దాలు అందజేశారు. 50 మందిని ఆపరేషన్లకు గుర్తించగా, అందులో 21 మందిని ఆపరేషన్ల నిమిత్తం ప్రత్యేక బస్సులో సూర్యాపేటకు తరలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గిరిగాని వెంకన్న, ఉప సర్పంచ్ యనమళ్ల శంకర్, మాజీ సర్పంచ్ బొమ్మగాని రవి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిమ్మల ఆంజనేయులు, జోన్ చైర్మన్ డెంకల సత్యనారాయణ, చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, జీఎస్టీ జిల్లా కో-ఆర్డినేటర్ ఎర్ర శంభులింగారెడ్డి, క్లబ్ కార్యదర్శి కప్పల శ్రీకాంత్, కోశాధికారి మురారిశెట్టి కరుణాకర్, క్లబ్ ప్రతినిధులు రామడుగు వెంకట్రామశర్మ, చామల జైపాల్ రెడ్డి, గండూరి విజయ, యామగాని వెంకన్న, కంటి వైద్య టెక్నీషియన్స్ ఇందిర, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింత ధనుంజయ్య, మాజీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీపోటీలకు ఎంపికైన శాలిగౌరారం విద్యార్థులు



శాలిగౌరారం: మేకల అభినవ్ అవుట్ డోర్ స్టేడియంలో బుధవారం నిర్వహించిన పీఎం శ్రీ బాలుర కబడ్డీ పోటీలలో శాలిగౌరారం మండలం వల్లాల మోడల్ స్కూల్ ప్రథమ బహుమతి సాధించింది. ఈ పోటీల్లో పాఠశాల లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు పర్వతం విజయ్ కుమార్, రాచకొండ యశ్వంత్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విజేతలను ప్రిన్సిపల్ కృష్ణమోహన్, పీడీ బొడ్డు మల్లేష్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

మానవ హక్కుల కేసుల పరిష్కారంలో నల్గొండ జిల్లా ముందంజ

మానవ హక్కుల కమిషన్ కీలక వ్యాఖ్య

గతేడాది 45 కేసులు,ఈ ఏడాది ఇప్పటివరకు ఐదే నమోదు

జిల్లా అధికారుల తక్షణ స్పంద నపై రాష్ట్ర మానవ హక్కుల కమి షన్ చైర్‌పర్సన్ డాక్టర్ జస్టిస్ ష మీమ్ అక్తర్ ప్రశంసలు



ప్రజా దీవెన, నల్లగొండ : ప్రజల హక్కుల పరిరక్షణలో అధికార యంత్రాంగం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే బాధితులకు సత్వర న్యాయం అందడంతో పాటు ఫి ర్యాదుల సంఖ్య కూడా తగ్గుతుం దని నల్గొండ జిల్లా యంత్రాంగం నిరూపిస్తోంది. గత ఏడాదితో పో లిస్తే ఈ ఏడాది జిల్లాలో మానవ హక్కుల కమిషన్‌కు అందిన ఫి ర్యాదులు గణనీయంగా తగ్గ డం పై రాష్ట్ర మానవ హక్కుల కమి షన్ చైర్‌పర్సన్ డాక్టర్ జస్టిస్ ష మీమ్ అక్తర్ సంతృప్తి వ్యక్తం చే శారు. అధికారుల సమన్వయం, తక్షణ స్పందన వల్లే ఈ మార్పు సాధ్యమైందని ప్రశంసించారు. బుధవారం నల్గొండ జిల్లా కేంద్రం లోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం లో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీ కరించిన చైర్‌పర్సన్ అనంతరం జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎ స్పీ శరత్ చంద్ర పవార్, ఇతర జి ల్లా అధికారులతో సమావేశమై మానవ హక్కుల కేసుల పరి ష్కారంపై సమీక్ష నిర్వహించారు. గత ఏడాది నల్గొండ జిల్లాకు సం బంధించి మానవ హక్కుల కమి షన్‌కు సుమారు 45 ఫిర్యాదులు అందగా, ఈ ఏడాది ఇప్పటివరకు కేవలం ఐదు కేసులు మాత్రమే నమోదయ్యాయని తెలిపారు. వాటిలో నాలుగు కేసులను పరి ష్కరించినట్లు కలెక్టర్ వివరిం చా రు. గత ఏడాది వచ్చిన కేసుల్లో నూ ఒకటి మినహా మిగిలిన వా టిపై జిల్లా అధికారులు స్పందించి పరిష్కార చర్యలు తీసుకున్నారని కమిషన్ చైర్‌పర్సన్ పేర్కొ న్నారు.

15 వేలకుపైగా కేసులకు పరి ష్కారం

రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ వద్ద గతంలో సుమారు 17 వేల కేసులు పెండింగ్‌లో ఉండగా, వా టిలో 15 వేలకుపైగా కేసులను పరిష్కరించినట్లు జస్టిస్ షమీమ్ అక్తర్ వెల్లడించారు. ప్రస్తుతం ప్ర తిరోజూ 40 నుంచి 50 వరకు ఫి ర్యాదులు అందుతున్నాయని తె లిపారు. విద్య, వైద్యం, భూ వివాదాలు, సీనియర్ సిటిజన్ల సమస్యలు, పోలీసు, రెవెన్యూ శాఖలకు సం బంధించిన ఫిర్యాదులతో పాటు కమిషన్ సుమోటోగా స్వీకరించే కేసులపైనా చర్యలు తీసుకుంటు న్నట్లు వివరించారు. ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత అధి కారులను పిలిపించి, నివేదికలు తెప్పించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపడుతున్నా మని చెప్పారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్, ఉపకార వేతనాల మం జూరులో జాప్యం, ఫీజులు చె ల్లించలేదనే కారణంతో ఒరిజిన ల్ సర్టిఫికెట్లు, బోనఫైడ్ పత్రాల ను నిలిపివేయడం వంటి అం శాలపై ఫిర్యాదులు వస్తున్నాయ ని తెలిపారు. ఇలాంటి సమస్యల ను సంబంధిత విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యాశాఖ అ ధికారులతో చర్చించి పరిష్కరిస్తు న్నట్లు వెల్లడించారు. విద్యార్థుల హక్కులను కాపాడటం ప్రభు త్వం, విద్యాసంస్థల బాధ్యతఅని స్పష్టం చేశారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవ ల పరిశీలన

సమీక్ష అనంతరం జస్టిస్ షమీమ్ అక్తర్ నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని సందర్శించి అత్య వసర విభాగం, ఐసీయూ, యూ డీఐడీ కేంద్రంలోని సౌకర్యాలను, రోగులకు అందుతున్న వైద్య సేవ లను పరిశీలించారు. ఆసుపత్రికి ప్రతిరోజూ సుమారు 1,200 మం ది అవుట్‌పేషెంట్లు వస్తుండగా, 7 00 మంది ఇన్‌పేషెంట్లకు చికిత్స అందించే సామర్థ్యం ఉందని అ ధికారులు వివరించారు. ప్రతి నె ల సుమారు 800 ప్రసవాలు జ రుగుతున్నాయని, వాటిలో 60 శాతం సాధారణ ప్రసవాలు, 40 శాతం సిజేరియన్ ప్రసవాలు ఉం టున్నాయని తెలిపారు. సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, వైద్యపరమైన అత్యవసర పరిస్థి తుల్లో మాత్రమే సిజేరియన్ శస్త్ర చికిత్సలు చేయాలని వైద్యులకు సూచించారు. తల్లుల ఆరోగ్యా న్ని దృష్టిలో ఉంచుకుని గర్భిణు లకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యులు, అవసర మైన సదుపాయాలు అందుబా టులో ఉన్నాయని, ప్రజలకు మె రుగైన వైద్యం, విద్య అందించ డం సమాజానికి చేసే గొప్ప సేవ అని పేర్కొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

విద్యాసంస్థలు, సంక్షేమ హాస్టళ్ల లో విద్యార్థులకు నాణ్యమైన ఆ హారం అందించేందుకు ప్రత్యేక చ ర్యలు చేపట్టినట్లు కలెక్టర్ బి. చం ద్రశేఖర్ తెలిపారు. ఆహార భద్రత కోసం మండల, డివిజన్, జిల్లా స్థాయుల్లో కమిటీలను ఏర్పాటు చేశామని, ప్రతినెల నివేదికలు తె ప్పించుకుంటూ, మండల ప్రత్యేక అధికారులతో వారానికోసారి స మీక్షిస్తున్నామని వివరించారు. హాస్టళ్లలో బియ్యం, కూరగా యలు, ఇతర వంట సామగ్రి నాణ్య తలో లోపాలు గుర్తిస్తే వెంటనే వా టిని మార్చేలా చర్యలు తీసుకుం టున్నామని చెప్పారు. సీనియర్ సిటిజన్లకు సంబంధించిన ఫిర్యా దులను కూడా ఎప్పటికప్పుడు స మీక్షిస్తూ, బాధితులకు న్యా యం జరిగేలా చర్యలు చేపడు తున్నట్లు వెల్లడించారు.

ప్రజాసేవే అధికారుల ప్రధాన బాధ్యత

ప్రజలకు సేవలు అందించడమే పరమావధిగా అధికారులు పని చేయాలని జస్టిస్ షమీమ్ అక్తర్ సూచించారు. మానవ హక్కుల పరిరక్షణలో ప్రతి శాఖ సమన్వ యంతో, శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. ఫిర్యా దులపై వేగంగా స్పందిస్తూ బాధి తులకు న్యాయం అందించడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వ వ్యవస్థ లపై విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్, ఆసుపత్రి డి ప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నాగేష్, అదనపు ఎస్పీ రమేష్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి విజయేందర్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కమలాకర్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ శశి కళ, బీసీ సంక్షేమ అధికారి సంజీ వులు, నల్గొండ తహసీల్దార్ పర శురాం తదితరులు పాల్గొన్నారు. చైర్‌పర్సన్‌కు జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులు పుష్పగుచ్ఛా లు అందజేసి స్వాగతం పలికా రు.





ఛాయా సోమేశ్వరాలయ అభివృ ద్ధికి ప్రత్యేక కార్యాచరణ

రూ.20 కోట్లతో భక్తులకు మె రుగైన సౌకర్యాలు, పనులపై మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి పరిశీలన





ప్రజా దీవెన, నల్లగొండ టౌన్ : నల్లగొండ జిల్లాకు చారిత్రక, ఆ ధ్యాత్మిక గుర్తింపుగా నిలుస్తున్న పానగల్ ఛాయా సోమేశ్వరాల యాన్ని మరింత అభివృద్ధి చేసి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు క ల్పించేందుకు అధికారులు సమ న్వయంతో పనిచేయాలని నల్ల గొండ మున్సిపల్ కార్పొరేషన్ మే యర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి సూచించారు. రాష్ట్ర రోడ్లు, భవ నాలు, సినిమాటోగ్రఫీ శాఖ మం త్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదే శాల మేరకు ఆమె ఆలయాన్ని సందర్శించి, చేపట్టాల్సిన అభి వృద్ధి పనులను సంబంధిత అధి కారులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి మంజూరు చేసిన రూ. 20 కోట్ల ని ధులతో చేపట్టాల్సిన పనులపై మేయర్ అధికారులతో చర్చిం చారు. ఆలయ ప్రాంగణంలోని కోనేరుకు అన్ని వైపులా మెట్ల నిర్మాణం, ఆలయం వెనుక భా గం నుంచి భక్తులు సులభంగా చే రుకునేందుకు రహదారి ఏర్పాటు వంటి అంశాలను పరిశీలించారు. అభివృద్ధి పనులను ప్రణాళికా బ ద్ధంగా చేపట్టి, భక్తులకు సౌకర్య వంతమైన వాతావరణం కల్పిం చాలని అధికారులకు సూచించా రు. మంజూరైన నిధులను సమ ర్థవంతంగా వినియోగించి, ఆల య ప్రాంగణాన్ని మరింత ఆకర్ష ణీయంగా తీర్చిదిద్దేందుకు చర్య లు తీసుకోవాలని స్పష్టం చేశా రు. ఛాయా సోమేశ్వరాలయం న ల్లగొండ జిల్లాకు ప్రత్యేకమైన చా రి త్రక, ఆధ్యాత్మిక వారసత్వ మ ని, ఆలయ అభివృద్ధితో ఈ ప్రాం త ప్రాధాన్యత మరింత పెరు గు తుందని మేయర్ పేర్కొన్నారు.

రహదారి పనులపైనా సమీక్ష

ఆలయ అభివృద్ధితో పాటు పట్ట ణంలోని రహదారుల నిర్మాణం, ప్రమాదాల నివారణపై కూడా మే యర్ దృష్టి సారించారు. పీజీ క ళాశాల నుంచి అద్దంకి రోడ్డు మీ దుగా 565 జాతీయ రహదారికి అనుసంధానమయ్యే రహదారి పనులపై చర్చించారు. సాగర్ రో డ్డులో తరచూ ప్రమాదాలు జరు గుతున్న నేపథ్యంలో, వైఎస్సార్ విగ్రహం నుంచి మెడికల్ కళా శాల మీదుగా చర్లగౌరారం రోడ్డు వరకు డివైడర్ల ఏర్పాటుకు చర్య లు తీసుకోవాలని సూచించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆ దేశాల మేరకు ప్రమాదాల నివా రణకు తక్షణ చర్యలు చేపట్టి, వా హనదారులు, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికా రులకు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సి పల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, 1వ డి వి జన్ కార్పొరేటర్ ఆలకుంట్ల నాగ రాజు, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, ఆలయ చైర్మన్ కోడద ల ఎల్లయ్య, పల్ రెడ్డి వెంకట్ రెడ్డి, గుండగోని యాదయ్య గౌడ్, గురజాల నరేందర్, గుండగోని శ్రీ నివాస్ గౌడ్ తదితరులు పాల్గొ న్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ దొంగల ముఠా గుట్టురట్టు

అంతర్రాష్ట్ర ముఠాలో నలుగురు అరెస్ట్,29 కేసుల్లో నిం దితులు

రూ.50 లక్షల విలువైన నగదు, కార్లు, ఇతర సామగ్రి స్వాధీనం





ప్రజా దీవెన, నల్లగొండ : రైతుల వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మ ర్లను లక్ష్యంగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతున్న అంత ర్రాష్ట్ర ముఠా గుట్టును నల్గొండ జిల్లా పోలీసులు రట్టు చేశారు. ప క్కా నిఘా, సాంకేతిక పరిజ్ఞానం, ప్రత్యేక బృందాల సమన్వయం తో నలుగురు నిందితులను అరె స్ట్ చేశారు. వీరి నుంచి సుమారు రూ. 20 లక్షల నగదు, రూ. 30 ల క్షల విలువైన రెండు కార్లు, ట్రాన్స్ ఫార్మర్ కాపర్ వైర్, చోరీలకు ఉప యోగించిన పనిముట్లు, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసు కున్నారు. ఈ ముఠా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మొత్తం 29 నేరాలకు పాల్పడినట్లు పో లీసుల విచారణలో వెల్లడైంది.

ఎస్పీ ఆదేశాలతో ప్రత్యేక బృందా ల రంగంలోకి..

జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో వ్య వసాయ విద్యుత్, ఇతర ట్రాన్స్ ఫార్మర్ల నుంచి కాపర్ వైర్లు, ఆయి ల్, ఇతర విలువైన భాగాలను దొంగిలిస్తున్న ఘటనలపై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ప్రత్యేక దృష్టి సారించారు. మిర్యా లగూడ డీఎస్పీ జి. రవి ఆధ్వ ర్యంలో సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ఎం. జితేందర్ రెడ్డి, మిర్యాలగూడ టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ జె. సోమన ర్సయ్య, మిర్యాలగూడ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.ఎన్.డి. ప్ర సాద్, వేములపల్లి ఎస్ఐ వి. సు రేశ్ రెడ్డి పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. వేములపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లోని నాగార్జునసాగర్ ఎడమ కా లువకు చెందిన ఎల్-15 లిఫ్ట్ ఇరి గేషన్ స్కీమ్‌లో 500 కేవీఏ ట్రా న్స్‌ఫార్మర్ నుంచి 300 కిలోల కా పర్, 250 లీటర్ల ఆయిల్ చోరీకి గురైన ఘటనపై ఆగస్టు 22, 20 26న కేసు నమోదైంది. క్రైమ్ నం బర్ 198/2026 కింద దర్యాప్తు చేపట్టిన పోలీసులు, ఇతర ప్రాం తాల్లో జరిగిన చోరీలతోనూ ఈ ముఠాకు సంబంధాలున్నట్లు గుర్తించారు.

వాహన తనిఖీలతో బయట పడిన నేరాల చిట్టా

అక్టోబర్ 28న మధ్యాహ్నం వే ములపల్లి గ్రామ శివారులోని సూ ర్యాపేట ఎక్స్‌రోడ్డు వద్ద పోలీ సు లు వాహన తనిఖీలు నిర్వహి స్తుండగా అనుమానాస్పదంగా వ చ్చిన కారును ఆపి తనిఖీ చే శా రు. అందులో ఉన్న ముగ్గురు వ్య క్తుల్లో చంద్ పాషా అనే పాత నేర స్థుడిని గుర్తించారు. ట్రాన్స్‌ఫార్మర్ చోరీ కేసులో అతడిపై గతంలో నూ కేసు ఉన్నట్లు పోలీసులు తె లిపారు. కారులో కట్టర్లు, పానాలు, గ్లౌజులు వంటి సామగ్రి లభించడంతో అనుమానం మరింత బలప డింది. వారిని విచారించగా ట్రాన్స్‌ఫా ర్మర్ల నుంచి కాపర్, ఆయిల్, ఇత ర సామగ్రిని దొంగిలించి హైదరా బాద్‌లోని హయత్‌నగర్ ప్రాంతం లో పాత సామగ్రి వ్యాపారికి విక్ర యించినట్లు వెల్లడించినట్లు పోలీ సులు పేర్కొన్నారు. దొంగిలించిన సామగ్రి విక్రయానికి సంబంధిం చి న నగదు, కాపర్‌ను స్వాధీనం చే సుకునే క్రమంలో నాలుగో నింది తుడిని కూడా అదుపులోకి తీసు కున్నారు.

రాత్రివేళల్లో ట్రాన్స్‌ఫార్మర్లే లక్ష్యం

నిందితులు తక్కువ సమయం లో ఎక్కువ డబ్బు సంపాదించా లనే ఉద్దేశంతో ముఠాగా ఏర్పడి నట్లు పోలీసుల విచారణలో తే లింది. గ్రామాలకు దూరంగా ఉ న్న ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి, రా త్రివేళల్లో కార్లలో అక్కడికి చేరు కునేవారు. కట్టర్లు, పానాల సా యంతో ట్రాన్స్‌ఫార్మర్లను తెరిచి కాపర్ వైర్లు, ఆయిల్, అల్యూమి నియం వైర్లను అపహరించే వా రు.దొంగిలించిన సామగ్రిని పాత వ స్తువుల వ్యాపారులకు విక్ర యించి వచ్చిన డబ్బును పంచు కునే వారని పోలీసులు తెలి పా రు. పోలీసులకు అనుమానం రా కుండా ఉండేందుకు నకిలీ నంబ ర్ ప్లేట్లు ఉపయోగించడం, మహి ళలను కూడా వాహనాల్లో వెంట తీసుకె ళ్లడం వంటి పద్ధతులను అనుస రించినట్లు విచారణలో వెల్లడైంది.

నల్గొండ జిల్లాలోనే 18 చోరీలు

ఈ ముఠా తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 29 నేరాలకు పాల్పడి న ట్లు పోలీసులు గుర్తించారు. తె లంగాణలో 25, ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు చోరీలకు పాల్పడినట్లు వెల్లడించారు.నల్గొండ జిల్లాలో వేములపల్లి, వాడపల్లి, మాడ్గుల పల్లి, అడవిదేవులపల్లి, మిర్యా లగూడ టూ టౌన్, తిరుమలగిరి సాగర్, హాలియా, త్రిపురారం, కనగల్, చింతపల్లి, నేరెడుగొ మ్ము, దేవరకొండ తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో 18 నేరాలకు పా ల్పడినట్లు తెలిపారు. తెలంగాణ లోని ఇతర ప్రాంతాల్లో మరో ఏ డు, ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు ప్రాంతం, మాచవరం, దాచేపల్లి పోలీస్‌స్టేషన్ల పరిధిలో నాలుగు నేరాలకు సంబంధం ఉన్నట్లు పేర్కొన్నారు.

నలుగురు అరెస్ట్.. మరో ఐదు గురి కోసం గాలింపు

ఈ కేసులో షేక్ చంద్ పాషా(26), రామావత్ సూర్య (19), గలబ సా యి కిరణ్ (19), ఇస్లావత్ దే శిరామ్ (24)లను అరెస్ట్ చేసిన ట్లు పోలీసులు వెల్లడించారు. వీ రిలో దేశిరామ్ దొంగిలించిన సా మగ్రిని కొనుగోలు చేసిన వ్యక్తిగా పేర్కొన్నారు. ముఠాకు చెందిన మరో ఐదుగురు-సంతోష్, నా న్ను, మోడల్ సాయి, ప్రియా, సు నీత-పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

పోలీసు బృందానికి ఎస్పీ అభి నందనలు

కేసును ఛేదించడంలో కీలక పా త్ర పోషించిన సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ జితేందర్ రెడ్డి, మిర్యాలగూడ టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ సోమన ర్స య్య, రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.ఎన్.డి. ప్రసాద్, ఎస్ఐలు, సీ సీఎస్ సిబ్బంది, ఇతర పోలీసు సిబ్బందిని ఎస్పీ శరత్ చంద్ర ప వార్ అభినందించారు. వారికి రి వార్డులు ప్రకటించినట్లు తెలిపా రు.ట్రాన్స్‌ఫార్మర్ల చోరీలతో ఇబ్బం దులు ఎదుర్కొంటున్న రైతులకు ఈ అరెస్టులు ఊరటనిచ్చాయని పోలీసులు పేర్కొన్నారు. వ్యవసా య విద్యుత్ సరఫరాకు అంతరా యం కలిగించే దొంగతనాలపై కఠి న చర్యలు కొనసాగిస్తామని స్ప ష్టం చేశారు.

నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

మునుగోడు: నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో నిర్ల క్ష్యానికి తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నల్లగొండ జి ల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పో లీసు అధికారులను ఆదేశించా రు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడికి న్యాయం జరు గుతుందనే నమ్మకం కల్పించా లని, ప్రజా సమస్యల పరిష్కారం లో వేగం, పారదర్శకతకు ప్రాధా న్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. మునుగోడు పోలీస్ స్టేషన్‌ను వా ర్షిక తనిఖీలో భాగంగా సందర్శిం చిన ఎస్పీ స్టేషన్ నిర్వహణ, సి బ్బంది విధుల నిర్వహణ, కేసుల దర్యాప్తు పురోగతిని సమగ్రంగా సమీక్షించారు. స్టేషన్‌కు చేరుకు న్న ఆయనకు పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం రిసెప్షన్ కౌంటర్, పరి సరాల పరిశుభ్రత, రికార్డుల ని ర్వహణ, సీసీ కెమెరాల పనితీరు తదితర అంశాలను పరిశీలించి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.

ఫిర్యాదుదారులకు సత్వర న్యా యం

పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను ఓపికగా విని, ప్రతి ఫిర్యాదుపై చట్టప్రకారం తక్షణ చ ర్యలు తీసుకోవాలని ఎస్పీ సూ చించారు. ప్రజలతో మర్యాదపూ ర్వకంగా వ్యవహరిస్తూ పోలీస్ శాఖపై విశ్వాసాన్ని పెంపొందిం చాలని తెలిపారు. ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు ని ర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవ లు అందించాలని స్పష్టం చేశా రు.

పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ

స్టేషన్ పరిధిలో నమోదైన కేసు లు, దర్యాప్తులో ఉన్నవి, దీర్ఘకా లంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ద ర్యాప్తులో జాప్యం జరగకుండా అవసరమైన సాక్ష్యాధారాలను శాస్త్రీయ పద్ధతుల్లో సేకరించాలని సూచించారు. నేరస్థులకు శిక్ష పడేలా పకడ్బందీగా దర్యాప్తు పూర్తి చేసి, నిర్ణీత గడువులో చా ర్జిషీట్లు దాఖలు చేయాలని ఆదే శించారు. పెండింగ్ కేసుల పరి ష్కారానికి కార్యాచరణ రూ పొం దించి నిరంతరం పర్యవేక్షిం చా లని తెలిపారు.



రాత్రి పెట్రోలింగ్ పటిష్టం చేయాలి

శాంతిభద్రతలకు విఘాతం కలి గించే వ్యక్తులు, పాత నేరస్థులు, రౌడీషీటర్ల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని ఎస్పీ ఆదేశిం చారు. గ్రామాల్లో బీట్ వ్యవస్థను బలోపేతం చేసి ప్రజలతో సత్సం బంధాలు కొనసాగించాలని సూ చించారు. అనుమానాస్పద వ్య క్తులు కనిపించినప్పుడు పోలీసు లకు సమాచారం అందించేలా ప్ర జలకు అవగాహన కల్పించాలని, రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను ము మ్మరం చేసి దొంగతనాలు, ఇతర నేరాలను ముందుగానే అరికట్టా లని తెలిపారు.

మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలపై నిఘా

గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అ క్రమ రవాణా, వినియోగంపై ప్ర త్యేక దృష్టి సారించాలని ఎస్పీ సూచించారు. యువత మాదకద్ర వ్యాల బారిన పడకుండా గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమా లు నిర్వహించాలని తెలిపారు. ఆన్‌లైన్ మోసాలు, నకిలీ లింకు లు, అనుమానాస్పద ఫోన్ కాల్స్ ద్వారా జరుగుతున్న సైబర్ నేరా ల పట్ల ప్రజలను అప్రమత్తం చే యాలని ఆదేశించారు.

మహిళల భద్రతకు అధిక ప్రాధా న్యం

మహిళలు, బాలికల భద్రత విష యంలో ప్రత్యేక శ్రద్ధ వహించాల ని, మహిళలపై నేరాలకు సంబం ధించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు అండగా నిలవాలని ఎస్పీ సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రా ఫిక్ నిబంధనలపై విస్తృత అవ గాహన కల్పించాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వా హనాలు నడపకపోవడం, అతి వేగాన్ని నియంత్రించడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

రికార్డుల నిర్వహణలో కచ్చిత త్వం

పోలీస్ స్టేషన్‌లోని క్రైమ్ రికార్డు లు, కేసు డైరీలు, జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు, కోర్టు కేసుల వివరాలను పరిశీలించిన ఎస్పీ, అన్ని రికార్డులను ఎప్పటికప్పు డు నవీకరించాలని సూచించా రు. విధుల్లో క్రమశిక్షణ, సమయ పాలన పాటిస్తూ తమకు అప్ప గించిన బాధ్యతలను సమర్థవం తంగా నిర్వర్తించాలని పోలీసు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. నేరాల నివారణ, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా సమస్యల సత్వ ర పరిష్కారమే లక్ష్యంగా మును గోడు పోలీస్ స్టేషన్ పరిధిలో అ ధికారులు, సిబ్బంది సమన్వ యంతో పనిచేయాలని ఎస్పీ శర త్ చంద్ర పవార్ ఆదేశించారు. ఈ వార్షిక తనిఖీలో నల్లగొండ చండూరు సీఐ రాము, డీసీఆర్ బీ సీఐ శ్రీను నాయక్, మునుగో డు ఎస్ఐ శోభన్ బాబు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న బైక్.. చేపల కాంట్రాక్టర్ దుర్మరణం

మాదారం కలాన్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

అక్కడికక్కడే అంబటి అంజ య్య మృతి

ప్రజా దీవెన, శాలిగౌరారం : నల్లగొండ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమా దం విషాదాన్ని నింపింది. రోడ్డుపై నిలిపి ఉన్న లారీని వెనుక నుంచి ద్విచక్ర వాహనం ఢీకొనడంతో చే పల కాంట్రాక్టర్, బీఆర్ఎస్ నాయ కుడు అంబటి అంజయ్య (65) అక్కడికక్కడే మృతి చెందారు. శాలిగౌరారం మండలం మాదా రం కలాన్ గ్రామ సమీపంలోని అ ర్వపల్లి--నకిరేకల్ జాతీయ రహ దారిపై బుధవారం రాత్రి ఈ ప్ర మాదం చోటుచేసుకుంది.

తిరుమలగిరికి వెళ్తుండగా ప్రమా దం

శాలిగౌరారం మండలం ఇటుకుల పహాడ్ గ్రామానికి చెందిన అంబటి అంజయ్య బుధవారం సా యంత్రం తన ద్విచక్ర వాహనంపై తిరుమలగిరికి బయలుదేరారు. ఈ క్రమంలో మాదారం పెట్రోల్ బంక్ సమీపంలో రోడ్డుపై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి బ లంగా ఢీకొన్నారు. ఈ ప్రమాదం లో ఆయన తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పో యారు.

ఆసుపత్రికి మృతదేహం తరలిం పు

సమాచారం అందుకున్న పోలీసు లు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని 108 అంబులె



న్స్‌లో నకిరేకల్ ప్రభుత్వ ఆసు ప త్రికి పోస్టుమార్టం నిమిత్తం తర లించారు. శాలిగౌరారం ఎస్ఐ పి. బాబు కేసు నమోదు చేసి ప్రమా దంపై దర్యాప్తు చేపట్టారు.

కుటుంబంలో విషాదం.. పలు వురి సంతాపం

అంజయ్య మృతి చెందడంతో ఇటుకులపహాడ్ గ్రామంలో వి షాదఛాయలు అలుముకున్నా యి. ఆయన తల్లి రామనర్సమ్మ గతంలో గ్రామ సర్పంచ్‌గా పనిచే శారు. మృతుడికి భార్య, ముగ్గు రు కుమారులు ఉన్నారు. అం జ య్య అకాల మరణం పట్ల పలు వురు సంతాపం వ్యక్తం చేశారు.

తప్పుడు రైతు డిక్లరేషన్‌ను ప్రభుత్వం రద్దు చేయాలి

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య

ప్రజా దీవెన, తుంగతుర్తి : సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో వరి ధాన్యం ధరలను ఒకేసారి క్వింటాలుకు రూ. 1000 తగ్గించిన వ్యాపారుల విధానానికి వ్యతిరేకంగా రాస్తారోకో చేస్తున్న రైతన్నలపై పోలీసులు లాఠీచార్జీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీతయ్య మాట్లాడుతూ కరెంట్ కోతలతో వేసిన యాసంగి వరి పంట ఇంటికి చేరుతుందో, చేరదో అని రైతాంగం బిక్కుబిక్కుమంటూ ఆవేదన పడుతుంటే, ప్రభుత్వం రైతు డిక్లరేషన్ పేరుతో మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. యాసంగిలో వరి పంట వేయొద్దని ప్రకటించిన ప్రభుత్వం, ఒకవేళ ఎవరైనా వరి వేసుకుంటే, విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడే డీలర్ వద్ద అగ్రిమెంట్ తీసుకోవడం దారుణమన్నారు. తాను వేసుకున్న వరి పంట మొలకెత్తకున్నా, కరెంట్ లేక, నీళ్లు సరిపోక ఎండిపోయినా, డీలర్‌కు కానీ, ప్రభుత్వానికి కానీ ఎలాంటి బాధ్యత లేదని, జరిగే నష్టాన్ని తానే భరిస్తానని రైతుచేత అగ్రిమెంట్ రాయించుకోవడం, రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం



మరోసారి మోసం చేయడమేనని అన్నారు. వెంటనే ఈ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏదైనా కారణంతో పంట వేసిన రైతు నష్టపోతే పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే ఉండాలని అన్నారు. ఈ అగ్రిమెంట్ విధానం అమలైతే నకిలీ విత్తన కంపెనీలు, డీలర్లు పుట్టుకొస్తారని, ఇందులో నకిలీలతో ప్రభుత్వం, అధికారులు కుమ్మక్కయ్యే అవకాశాలు మెండుగా ఉంటాయని ఆరోపించారు. రైతును కాపాడాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దివాళా తీయించే ఆలోచనను విరమించుకోవాలని, లేనియెడల రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. మోసపూరిత విధానాలతో రైతాంగాన్ని దివాళా తీయిస్తున్న కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు గుండ గాని రాములు గౌడ్ గుడిపాటి వీరయ్య, మట్టిపెల్లి వెంకట్, కన్నెబోయిన కళ్యాణ్, గుగులోత్ సుధాకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాలల రక్షణే దేశ భవిష్యత్తుకు రక్షణ

జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ గౌస్ పాషా



ప్రజా దీవెన తుంగతుర్తి: ఫోక్సో చట్టం 2012 అమల్లోకి వచ్చిందని, 18 సంవత్సరాల లోపు బాలబాలికలను లైంగిక వేధింపులు, లైంగిక దాడులు, అత్యాచారాల నుండి రక్షించడానికి ఈ చట్టం రూపొందించబడిందని జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి మహమ్మద్ గౌస్ పాషా అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫోక్సో చట్టంపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ, శరీర భాగాలను లైంగిక ఉద్దేశంతో తాకడం, లైంగిక ఉద్దేశంతో మాట్లాడడం లేదా సైగలు చేయడం వంటివి లైంగిక నేరం కిందకే వస్తాయన్నారు. ఈ నేరాలకు కనీసం 20 సంవత్సరాల శిక్ష, జీవిత ఖైదు విధించవచ్చని, కొన్ని తీవ్రమైన కేసులలో మరణ శిక్ష కూడా విధించవచ్చని తెలిపారు. బాలికలపై అత్యాచారం అనేది ఒక వ్యక్తిపై జరిగే నేరం కాదు, మానవత్వంపై జరిగే దాడి అని అన్నారు. ఆడపిల్లలను భయంతో బతికించవద్దని, భద్రతతో, స్వేచ్ఛతో, ఆత్మగౌరవంతో ఎదిగే సమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. నేరస్తులను కఠినంగా శిక్షించి, బాధిత బాలలకు న్యాయం, రక్షణ కల్పించాలని, బాలల రక్షణే దేశ భవిష్యత్తుకు రక్షణ అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ. జ్ఞానసుందర్, సెక్రటరీ హరిచరణ్, కె. వెంకటేశ్వర్లు, ట్రెజరర్ బి. సతీష్, వజీర్, వేణురాజ్, నాగరాజు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మాదారంలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం



శాలిగౌరారం : రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులు పండించిన ప్రతి గింజకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని శాలిగౌరారం మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరు శంకర్ రెడ్డి అన్నారు. శాలిగౌరారం మండలం మాదారంలో గల టి.ఆర్.ఆర్ కాటన్ మిల్లు వద్ద సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు తమ పత్తిని ఆరబెట్టి, తేమ శాతం 8% నుండి 12% లోపు ఉండేలా చూసుకొని కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. మద్దతు ధర కింద రూ.8667 చొప్పున 'ఎ' గ్రేడ్ పత్తిని సీసీఐ కొనుగోలు చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాదారం సర్పంచ్ తోటకూరి పరశురాములు, ఎంపీడీవో బంగారు విజయ్ కుమార్, డిటి విజయ శేఖర్, ఏఈవోలు కీర్తి, ప్రదీప్, మార్కెట్ కమిటీ కార్యదర్శి చీనానాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింత ధనంజయ్య, నాయకులు అన్నెబోయిన సుధాకర్, కందాల సమరం రెడ్డి, సోముల జనార్దన్, వేముల గోపినాథ్, బెల్లి వీరభద్రం, ఇందూరి శ్రీను, మిల్లు ఓనర్లు తానం జోజిరెడ్డి, వెంకట నరసయ్య, రైతులు పాల్గొన్నారు.

నవంబర్ 2,3 తేదీలలో రాష్ట్ర వాలీబాల్ జట్టు ఎంపిక



ప్రజా దీవెన,కోదాడ: ఖేలో ఇండియా యూత్ వాలీబాల్ బాల, బాలికల రాష్ట్ర జట్టు ఎంపికను నవంబర్ 2,3 తేదిలలో హైద్రబాద్ నగరం ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి నల్లగొండ జిల్లా ఖేలో ఇండియా ఇంచార్జి చందా సుధాకర్ రెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 25న మిర్యాలగూడెంలో ఖేలో ఇండియా అధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా యూత్ బాల, బాలికల జట్టు ఎంపికలో పాల్గొని ఎంపికైన క్రీడాకారులు ఎల్బీ స్టేడియంలో నిర్వహించు రాష్ట్ర జట్టు ఎంపికలో పాల్గొనాలని సూచించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసేన కీలకపాత్ర



ప్రజా దీవెన, నల్లగొండ టౌన్: జిల్లాలో జనసేన పార్టీకి బలమైన పునాది ఉందని, రానున్న పట్టభ ద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించనుందని జనసేన పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్ర టరీ, ఖమ్మం వరంగల్ నల్లగొండ పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ గడల శ్రీనివాసరావు పేర్కొన్నా రు. బుధవారం పట్టణంలోని హో టల్ విస్టా గ్రాండ్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబం ధిం చి జనసేన రాష్ట్ర జాయినింగ్ క మిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గడల శ్రీనివాసరావు మాట్లాడుతూ... పట్టభద్రుల ఓ టరు నమోదు ప్రక్రియను వేగ వంతం చేయడంతో పాటు, ఎన్ని కల ప్రచారాన్ని సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని జనసై నికులకు పిలుపునిచ్చారు. ప్రతి నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేస్తూ అర్హులైన పట్ట భద్రులకు ఓటరు నమోదుపై అ వగాహన కల్పించాలని సూచిం చారు. పార్టీ నాయకులు, కార్యక ర్తలు సమష్టిగా కృషి చేసి జనసే న విజయానికి కట్టుబడి పనిచే యాలని దిశానిర్దేశం చేశారు.ఈ సమా వేశంలో రాష్ట్ర జాయినింగ్ కమిటీ సభ్యుడు ప్రజిత్ గౌడ్, రా ష్ట్ర అధి కార ప్రతినిధులు మిరి యాల రామకృష్ణ, సాంబశివు డు, రాష్ట్ర నాయ కులు వంగ ల క్ష్మణ్ గౌడ్, కార్తీక్ తో పాటు ని యోజకవర్గాల,జిల్లా నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణలో ఏసీబీ వరుస దాడులు

మూడుకేసుల్లో పలువురు అధికారులు పట్టివేత

బంజారాహిల్స్ ఎస్ఐ నుంచి మీర్‌చౌక్ ఇన్‌స్పెక్టర్ వరకు లం చం ఆరోపణలతో కలకలం





ప్రజా దీవెన, హైదరాబాద్: తెలంగాణలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వరుస చర్యలు కలకలం రేపుతున్నాయి. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ స బ్‌ఇన్‌స్పెక్టర్, మీర్‌చౌక్ పోలీస్ స్టే షన్ ఇన్‌స్పెక్టర్‌తో పాటు హోంగా ర్డు, యాదాద్రి భువనగిరి జిల్లా లీ గల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్, ఓ ప్రై వేట్ వ్యక్తి లంచం ఆరోపణలతో ఏసీబీ వలలో చిక్కారు. మూడు వేర్వేరు కేసుల్లో లంచం డిమాం డ్, స్వీకరణకు సంబంధించిన ఆ రోపణలపై అధికారులు చర్యలు చేపట్టారు.

బంజారాహిల్స్ ఎస్ఐపై రూ.10 లక్షల లంచం డిమాండ్ ఆరోపణ

హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సబ్‌ఇన్‌స్పెక్ట ర్ గా పనిచేస్తున్న కొట్టారు విజయ్ పై అవినీతి కేసు నమోదైంది. క్రై మ్ నంబర్లు 524/2024, 525/ 2024కు సంబంధించిన వ్యవహా రంలో ఫిర్యాదుదారుడిని అరెస్టు చేయకుండా ఉండటం, సీఆర్‌పీ సీ సెక్షన్ 41-ూ కింద నోటీసులు జారీ చేసి సమాధానాలను స్వీక రించడం, భవిష్యత్తులో ఈ వ్య వహారానికి సంబంధించి కొత్త కే సులు నమోదు కాకుండా చూ సేందుకు తొలుత రూ.10 లక్షలు డిమాండ్ చేసినట్లు ఏసీబీ వెల్ల డించింది.చర్చల అనంతరం రూ. లక్ష తీ సుకునేందుకు అంగీకరిం చినట్లు ఆరోపణలు నమోద య్యాయి. ఈ వ్యవహారంలో అ ధికార దుర్వి నియోగానికి పా ల్పడినట్లు కేసు నమోదు చేసి, నిందితుడిని నాం పల్లిలోని ఎస్ పీఈ, ఏసీబీ కేసుల ప్రత్యేక న్యా యస్థానం ముందు హాజరుపరిచి జ్యుడీషియల్ రి మాండ్‌కు తర లించారు. కేసు ద ర్యాప్తు కొన సాగుతోంది.

మీర్‌చౌక్‌లో రూ.3 లక్షలు స్వీక రిస్తుండగా పట్టివేత

హైదరాబాద్‌లోని మీర్‌చౌక్ పో లీ స్ స్టేషన్‌లో మరో అవినీతి వ్యవ హారం వెలుగులోకి వచ్చింది. ఇన్ స్పెక్టర్ ఎం. కొండల్ రావు, హోం గార్డు అబిద్ అలీ ఏసీబీకి చిక్కా రు.ఫిర్యాదుదారుడి తండ్రిపై నమోదైన కేసును మూసివేయ డం, కఠిన చర్యలు తీసుకోకుం డా ఉండటం, భవిష్యత్తులో స హకరించడం కోసం ఇన్‌స్పెక్టర్ రూ.6 లక్షలు డిమాండ్ చేసినట్లు ఏసీబీ తెలిపింది. ఇందులో భా గంగా హోంగార్డు ద్వారా రూ.3 ల క్షలు స్వీకరిస్తుండగా ఏసీబీ సిటీ రేంజ్-1 అధికారులు పట్టుకున్నా రు.నిందితుల నుంచి రూ.3 లక్ష ల నగదును స్వాధీనం చేసుకు న్నారు. ఇద్దరినీ అరెస్టు చేసి నాం పల్లిలోని ప్రత్యేక ఏసీబీ న్యా య స్థానం ముందు హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తర లించే ప్రక్రియ చేపట్టారు. ఈ కే సులోనూ దర్యాప్తు కొనసాగుతోం ది.

పెట్రోల్ బంక్ సర్టిఫికెట్ కోసం రూ.20 వేల లంచం

యాదాద్రి భువనగిరి జిల్లా లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ కె. వెంకటే శ్వర్లు, పెట్రోల్ పంప్ టెక్నీషియన్ కాసారం రవీందర్ నల్లగొండ రేం జ్ ఏసీబీ అధికారులకు చిక్కారు.

పెట్రోల్ బంక్‌కు సంబంధించిన వె రిఫికేషన్ సర్టిఫికెట్ జారీ చేయ డం, డైలీ సేల్స్ రిజిస్టర్ అంద జేయడం కోసం ఫిర్యాదుదారుడి నుంచి రూ.20,000 లంచం డి మాండ్ చేసినట్లు ఏసీబీ వెల్లడిం చింది. ఇన్‌స్పెక్టర్ సూచన మేర కు హైదరాబాద్‌లోని ఎల్‌బీ నగర్ వద్ద ప్రైవేట్ వ్యక్తి రవీందర్ లం చం సొమ్మును స్వీకరించినట్లు తెలిపింది.ఈ మొత్తంలో రూ. 15,000 ఇన్‌స్పెక్టర్‌కు, రూ.5,0 00 ప్రైవేట్ వ్యక్తికి చెందాల్సి ఉ న్నట్లు ఏసీబీ పేర్కొంది. నిందితు డి నుంచి రూ.20,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరి నీ నాంపల్లిలోని ప్రత్యేక ఏసీబీ న్యాయస్థానం ముందు హాజరుప రిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు త రలించే ప్రక్రియ చేపట్టారు.

లంచం అడిగితే 1064కు ఫిర్యా దు చేయండి

ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరై నా ఉద్యోగి లంచం డిమాండ్ చే స్తే ప్రజలు భయపడకుండా ఏ సీబీకి సమాచారం అందించాలని అధికారులు సూచిస్తున్నారు.

టోల్‌ఫ్రీ నంబర్ 1064, వాట్సాప్ 9440446106, ఫేస్‌బుక్ Telangana ACB, ఎక్స్ (ట్విట్టర్) ఏ Telangana ACB లతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రము ఖ బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన ఏసీబీ క్యూఆర్ కోడ్ ద్వా రా కూడా ఫిర్యాదు చేయవచ్చని అధికారులు తెలిపారు. ఫిర్యా దుదారుల వివరాలను గోప్యంగా ఉ ంచుతామని పేర్కొన్నారు.

మరణంలోనూ మహోన్నత సేవ

అవయవదానంతో ఎనిమిది మందికి ప్రాణదానం



ప్రజా దీవెన, నల్లగొండ టౌన్ : బతికున్నంత కాలం విద్యార్థుల కు విద్యాబుద్ధులు నేర్పి, వారి భవిష్యత్తుకు బాటలు వేసిన ఉపాధ్యాయురాలు.. మరణంశ్రీ అంచున కూడా తన సేవాభావా న్ని చాటుకున్నారు. తాను ఈ లోకాన్ని విడిచిపోతూ.. మరో ఎ నిమిది మంది జీవితాల్లో వెలు గులు నింపారు. అవయవదానం ద్వారా ఎనిమిది మందికి ప్రాణ దానం చేసిన ఉపాధ్యాయురాలు చాద నీరజారెడ్డి త్యాగం పలువు రికి ఆదర్శంగా నిలుస్తోంది.

బ్రెయిన్ డెడ్‌తో విషాదం.

నల్లగొండ జిల్లా కేంద్రంలోని వీటీ కాలనీలో నివాసం ఉంటున్న చా డ నీరజారెడ్డి.. యాదాద్రి భువన గిరి జిల్లా చౌటుప్పల్ మండలం దామోరా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు ని ర్వహిస్తున్నారు. గతంలో నల్లగొం డ జిల్లాలోని కనగల్ మండలం రేగటే ఎంపీపీఎస్, నార్కట్‌పల్లి మండలం అక్కెనపల్లిలో పనిచే శారు.సోమవారం ఉదయం ఇం ట్లో అకస్మాత్తుగా కుప్పకూలిన ఆమెను కుటుంబ సభ్యులు హై దరాబాద్‌లోని ఆసుపత్రికి త ర లించారు. పరీక్షించిన వైద్యులు ఆమె బ్రెయిన్ డెడ్‌కు గురైనట్లు నిర్ధారించారు. దీంతో కుటుంబం లో తీవ్ర విషాదం నెలకొంది.

కుటుంబ సభ్యుల గొప్ప నిర్ణ యం

ఈ విషాద సమయంలో అఖిల భారత శరీర అవయవదాతల సంఘం జాతీయ కన్వీనర్, నల్ల గొండకు చెందిన ఎల్వీ కుమార్.. నీరజారెడ్డి భర్త గొర్రె నర్సిరెడ్డి, కు టుంబ సభ్యులను సంప్రదించా రు. అవయవదానం ప్రాధాన్యత ను వివరించి, మరణించినా ఇత రుల జీవితాల్లో వెలుగులు నింప వచ్చని అవగాహన కల్పించారు. కుటుంబ సభ్యులు అంగీకరించ డంతో వైద్యులు నీరజారెడ్డి శరీ రం నుంచి అవసరమైన కీలక అ వయవాలను సేకరించి, అవయ వా ఎల కోసం ఎదురుచూస్తున్న బాధితులకు అందజేశారు.దీంతో ఆమె మరణానంతరం కూడా మ రో ఎనిమిది మందికి జీవించే అవకాశం కల్పించినట్లయింది.

అవయవదానంపై అపోహలు వీడాలి

ఈ సందర్భంగా ఎల్వీ కుమార్ మాట్లాడుతూ కన్నబిడ్డను, తో డ బుట్టిన వారిని కోల్పోయినంతటి బాధలోనూ సమాజం కోసం ఆ లోచించి అవయవదానానికి అం గీకరించిన కుటుంబ సభ్యుల ని ర్ణయం అభినందనీయమని అ న్నారు. అవయవదానంపై ఉన్న మూఢనమ్మకాలను పక్కనపెట్టి, ప్రతి ఒక్కరూ అవగాహన పెంచు కోవాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉ ండగా నీరజారెడ్డి మృ తి పట్ల పీఆర్టీయూ రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం కన్వీనర్ కోమ టి రెడ్డి నర్సింహారెడ్డి, నల్లగొండ జి ల్లా అధ్యక్షుడు కాళం నారాయణ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఆ మె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కా ర్య క్రమంలో అఖిల భారత అవయ వదాతల సంఘం కోఆర్డినేటర్ శ్రీ నివాస్, రాష్ట్ర నాయకులు అని రుద్దరెడ్డి, అంజయ్య, కేజీయ నా గేందర్, శ్యామ్ తదితరులు పా ల్గొన్నారు.నీరజారెడ్డి భౌ తికంగా దూరమైనా ఆమె అందించిన ప్రాణదానం ఎ నిమిది మంది జీవితాల్లో ఆశాదీ పంగా నిలవ నుంది. ఆమె సేవా భావం సమా జానికి స్ఫూర్తిగా నిలుస్తుంది.

మట్టితవ్వకాలపై అనేక అనుమానాలు

బొల్లేపల్లిలో అధికారుల క్షేత్ర స్థాయి విచారణ,అనుమతులపై ఆరా





ప్రజా దీవెన,నల్లగొండ రూరల్ : కట్టంగూర్ మండలం బొల్లేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో జరిగిన మట్టి తవ్వకాల వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తవ్వకాలు నిబంధనలకు అనుగుణంగానే జరిగాయా? సంబంధిత శాఖల నుంచి అవసరమైన అనుమతులు తీసుకున్నారా? అనే ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, గనులు మరియు భూగర్భ శాఖకు ఫిర్యాదు అందడంతో అధికారులు స్పందించారు. ఈ క్రమంలో మంగళవారం క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు.

ఫిర్యాదుతో కదిలినయంత్రాంగం

బొల్లేపల్లి గ్రామ పరిధిలో మట్టి తవ్వకాలపై ఆర్టీఐ యాక్టివిస్ట్ ఉబ్బని రాజు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. తవ్వకాల సమయంలో ప్రభుత్వ నిబంధనలు పాటించారా? అవసరమైన అనుమతులు పొందారా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనల ఉల్లంఘనలు జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరినట్లు తెలిసింది. ఫిర్యాదు నేపథ్యంలో అధికారులు ఈ వ్యవహారంపై దృష్టి సారించారు.

క్షేత్రస్థాయిలో అధికారుల పరిశీలన

ఫిర్యాదును పరిశీలించిన అధికారులు మంగళవారం బొల్లేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో విచారణ నిర్వహించారు. నల్లగొండ జిల్లా గనుల శాఖ అధికారి బొజ్జ వసుమతి, మండల తహసీల్దార్ పుష్పలత, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, గ్రామ పంచాయతీ అధికారి శోభ ఈ విచారణలో పాల్గొన్నారు. సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించి, మట్టి తవ్వకాలకు సంబంధించిన వివరాలను సేకరించినట్లు సమాచారం. తవ్వకాలకు అనుమతులు ఉ న్నాయా? నిబంధనల ప్రకారం పనులు జరిగాయా? ప్రభుత్వ భూములు లేదా సహజ వనరులకు సంబంధించి ఏవైనా నిబంధనల ఉల్లంఘనలు జరిగాయా? అనే అంశాలపై అధికారులు ఆరా తీశారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవా?

మట్టి తవ్వకాలు నిబంధనలకు విరుద్ధంగా జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవా లని ఫిర్యాదుదారుడు కోరినట్లు తెలిసింది. అనుమతులు లేకుండా తవ్వకాలు చేపట్టినట్లయితే వాటిని గుర్తించి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

విచారణ నివేదికపై ఉత్కంఠ

బొల్లేపల్లి మట్టి తవ్వకాల వ్యవహారంలో అధికారుల విచారణ నివేదిక కీలకంగా మారనుంది. తవ్వకాలకు సంబంధించిన అనుమతులు, నిబంధనల అమలు, క్షేత్రస్థాయిలో గుర్తించిన అంశాలపై నివేదికలో ఏమి వెల్లడవుతుందనే దానిపై స్థానికంగా ఆసక్తి నెలకొంది. విచారణలో వెల్లడయ్యే వాస్తవాల ఆధారంగా సంబంధిత శాఖలు తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

మట్టి తవ్వకాలపై వచ్చిన ఫిర్యాదులోని ఆరోపణలు నిజమా? నిబంధనల ఉల్లంఘనలు జరిగాయా? అన్నదానిపై అధికారుల విచారణ నివేదికతో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

పక్షంరోజుల్లో గిరిజన ప్రాంతాల్లో రక్తహీనత సర్వే పూర్తి

నల్లగొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశం





ప్రజా దీవెన, నల్లగొండ: గిరిజన ప్రాంతాలలోని గుర్తించి న 7 గ్రామాలలో రక్తహీనత స ర్వేను 15 రోజుల్లోగా పూర్తి చే యాలని జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్ అధికారులను ఆదేశించా రు. సర్వేలో రక్తహీనతతో బాధ పడుతున్న వారిని గుర్తించి వా రికి మెరుగైన వైద్య సేవలు అం దించేందుకు ప్రత్యేక వైద్య శిబి రాలు నిర్వహిస్తామని తెలిపారు. బుధవారం ఆయన కలెక్టర్ కా ర్యాలయ సమావేశ మందిరంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ కార్య క లాపాలపై సీడీపీఓలు, అంగన్ వాడీ సూపర్‌వైజర్లతో సమీక్ష నిర్వహించారు.గిరిజన ప్రాంతాల లో రక్తహీనత సమస్య తీవ్రతను తెలుసుకునేందుకు సమగ్ర సర్వే నిర్వహించి, బాధితుల వివరాల ను సేకరించాలని , గిరిజన సంక్షే మ కమిటీ గుర్తించిన 7 గ్రామాల లో 18 సంవత్సరాలలోపు బాలి కలు, మహిళలకు రక్తహీనత స ర్వేను నిర్వహించాలని ఆదేశిం చారు.సర్వే ఫలితాల ఆధారంగా అవసరమైన వైద్య సేవలు అం దించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అన్నారు. జిల్లాలో మంజూరైన 41 నూతన అంగన్‌వాడీ కేంద్రాలకు సోమ వారం లోగా శంకుస్థాపన చేయా లని , నిర్ణీత గడువులోగా పను లు ప్రారంభించని కేంద్రాలకు తిరి గి అనుమతులు మంజూరు చే యబోమని స్పష్టం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో బియ్యం సరఫరాకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత మండల అధికారుల దృష్టికి తీసు కెళ్లి పరిష్కరించుకోవాలని చెప్పా రు. పోషణ్ కార్యక్రమంలో భాగం గా బాలామృతం పంపిణీ, పో ష కాహార కార్యక్రమాల అమలును మెరుగుపరచాలన్నారు. 0-5 సంవత్సరాల వయస్సు గల పిల్ల ల ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వారి బరువు, ఎత్తు తదితర వివరాలను క్రమం తప్పకుండా నమోదు చేసి పర్య వేక్షించాలని తెలిపారు. సీడీపీ ఓలు మండల స్థాయిలో సో మవారం సమావేశాలు నిర్వ హించి, కార్యక్రమాల అమలుపై సమీక్షించాలని ఆదేశించారు. అం గన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల అభివృద్ధికి సంబంధించిన అంశాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్య అందించేందుకు మెరుగైన బోధనా పద్ధతులను అమలు చేయాలని, పిల్లలకు బోధించే బాధ్యత అంగన్‌వాడీ టీచర్లదేనని, ఆయాలు పిల్లలకు పాఠాలు బోధించకూడదని స్పష్టం చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే సంబంధిత టీచ ర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంగన్ వాడీ కేంద్రాల్లో పిల్లలకు నాణ్యమైన పోషకాహారంతో పాటు, మెరుగైన విద్య, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విటమిన్-ఏ అవసరమైన యాంటీబయాటిక్స్, ఫోలిక్ యాసిడ్, సిరప్‌లతో పాటు, 5 రకాల ముఖ్యమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవా లని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశిం చారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, మహిళలకు అవసరమైన వైద్య సేవలు నిరంతరం అందేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) అమలులో అంగన్ వాడీ టీచర్లు చేస్తున్న కృషిని కలెక్టర్ అభినం దించారు. ఈ సమావేశానికి స్థా నిక సంస్థల ఇన్చార్జ్ అదనపు క లెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి , శిశు సం క్షేమ శా ఖ అధికారి లావణ్య , సిపిడిఓలు, సూపర్వైజర్లు హాజరయ్యారు.

పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు నమోదుకు నవంబర్ 6చివరితేదీ

ఓటరు నమోదు పెంచేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపు



ప్రజా దీవెన, నల్లగొండ టౌన్: వరంగల్ -ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల నియోజక వర్గ ఓటరు నమోదు పెంచేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధు లు సహకరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. బుధవా రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ లో అన్ని రాజకీయ పార్టీల ప్రతి నిధులతో పట్టభద్రుల నియో జకవర్గ ఓటరు నమోదు, ఎస్ఐ ఆర్ ప్రక్రియపై కలెక్టర్ సమీక్షిం చారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా పెండింగ్ లో ఉన్న ఫారం 6 ,7,8 దరఖాస్తులను వారంలో పరిష్కరిస్తామని తెలిపారు . సర్ లో భాగంగా ఎన్నికల కమిషన్ సూచనల మేరకు ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియ కొనసాగుతున్నదని, వివిధ కారణాల చేత ఓటరు జాబితా నుండి తొలగించబడిన వారు తిరిగి ఓటు హక్కు పొందేందుకు ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఎస్ ఐ ఆర్ ప్రక్రియలోభాగంగా ప్రముఖుల పేర్లు ఓటరు జాబితాలో లేకుంటే బిఎల్ఓలతో పరిశీలించుకుని ఓటరు గా నమోదు చేయించుకోవాల న్నారు. వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గంలో ఓటు హక్కు పొందేందుకు అర్హులైన పట్టభద్రులు ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు. పట్టభద్రుల నియోజకవర్గంలో నవంబర్ 6 లోగా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు కావాలంటే నిబంధనల ప్రకా రం దరఖాస్తుదారు 3 సంవత్సరాల క్రితం డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలని, స్థానికులై ఉండాలని, దరఖాస్తుతో పాటు స్వీయ ధ్రువీకరణతో కూడిన పట్టభద్రుల సర్టిఫికెట్, అవసరమైన ఇతర పత్రాలు సమర్పించాలని పునరుద్ఘాటించారు. అన్ని డిగ్రీ కాలే జీలు,యూనివర్సిటీ లలో అలాగే ఉపాధ్యాయ యూ నియన్ల లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు పై మరో సారి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశిం చారు.ఫారం- 18 ను పరిశీలించేందుకు అవసరమైన అధికారులు, సిబ్బందిని నియమించామని, ఈ ఆర్వో లాగిన్‌లో ఫారం 18 లను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు .కొత్త యూనివర్సిటీలు 2011 వరకు యుజిసి కింద రిజిస్టర్ అయి ఉంటే ఆ యూనివర్సిటీ లు జారీ చేసిన డిగ్రీలను అనుమతిస్తామని తెలిపారు . పట్టభద్రు ల నియోజకవర్గంలో ఓటరు నమోదుకు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా ముందుగానే ఓటరుగా నమోదు చేసుకోవాలని, లేదంటే చివరి రోజుల్లో సర్వర్ బిజీ వచ్చే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు అన్ని రాజకీయ పార్టీలు బూత్ స్థాయిలో అర్హులైన పట్టభద్రులను గుర్తించి, ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు, రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ తరపున ముంతాజ్ అలి, టిఆర్ఎస్ తరపున బక్క పిచ్చయ్య , బిజెపి పార్టీ నుండి లింగస్వామి, సిపిఎం తరపున సైదులు, టిడిపి నుండి తేలు అన్నరవి, ఎంఐఎం నుండి హశం బి ఎస్ పి తరపున రవిశంకర్, ఎన్నికల విభాగం డిటి సందీప్, వంశీ ,తదితరులు హాజరయ్యా రు.

మా మాట వినరా?

ప్రపంచవ్యాప్తంగా జెన్‌జీలో అసంతృప్తి

తమ బాధలను ఎవరూ పట్టించుకోవడం లేదన్న ఆక్రోశం

భవిష్యత్తుపై భయాలతో పాలకులపై తిరుగుబాట్లు

యూరప్‌లో ఉద్యమం

న్యూఢిల్లీ, అక్టోబరు 28: దుర్భరమైన జీవన పరిస్థితులు, చదువు పూర్తయిన తర్వాత ఉపాధి లభిస్తుందో లేదోనన్న భయం, ఇంకాఇంకా పేదరికంలోకి కూరుకుపోతున్నామన్న నిరాశ, ఎటుచూసినా అవినీతి, ఏది కొందామన్నా మండిపోతున్న ధరలు.. పైగా ఈ సమస్యల గురించి మాట్లాడితే.. చిన్నపిల్లలు మీకేం తెలుసు? అన్న చిన్నచూపు మాటలు.. వెరసి ప్రపంచవ్యాప్తంగా జెన్‌జీ యువతలో తీవ్ర అశాంతిని, ఆగ్రహావేశాలను రగిలిస్తున్నాయి. ఆసియా దేశాల్లో ప్రభుత్వాలకు వ్యతిరేకంగా మొదలైన జెన్‌జీ ఉద్యమం ఇప్పుడు యూరప్ ఖండాన్ని కుదిపేస్తోంది. యూర్‌పలో ఉద్యమాలకు పుట్టినిల్లు లాంటి ఫ్రాన్స్ యువత నిరసనలతో మండుతోంది. ఇటలీ, బెల్జియం, అల్బేనియా, సెర్బియాలో నిత్యం ఏదో ఒకచోట నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. వచ్చేవారంలో జర్మనీలోనూ భారీ నిరసన ప్రదర్శన నిర్వహించనున్నట్లు అక్కడి యువ సంఘాలు ప్రకటించాయి. సెర్బియాలో గత 14 ఏళ్లుగా అవినీతి, అణచివేతలతో సాగిన అ2ధ్యక్షుడు అలెక్సాండర్ ఉసిక్ పాలనకు ఈ నెల 25న జెన్‌జీలు విజయవంతంగా చరమగీతం పాడారు. యువతలో ఇంతటి ఆగ్రహావేశాలు పెల్లుబికటానికి ఆర్థిక, సామాజిక కారణాలతోపాటు వారి అభిప్రాయాలను పాలకులు పట్టించుకోకపోవటమూ ప్రధాన కారణమని తెలుస్తోంది. 'మా అభిప్రాయాలను, ఆకాంక్షలను ఎవరూ పట్టించుకోవటం లేదు. సమస్యలపై మేము మాట్లాడటానికి ప్రయత్నిస్తే చిన్నపిల్లలు.. మీకేం తెలుసు అని కొట్టిపారేస్తున్నారు. ప్రభుత్వం మా అభిప్రాయాలకు విలువ ఇవ్వటం లేదు' అని బెల్జియంకు చెందిన 19 ఏళ్ల విద్యార్థి మాయా గార్దెల్ ఆవేదన వ్యక్తంచేశారు. విద్యాసంస్థల్లో టీచర్లతోపాటు సౌకర్యాల కొరత తీవ్రంగా ఉందని తెలిపారు. కొన్ని పాఠశాల భవనాలు ఎప్పుడు కూలిపోతాయో కూడా తెలియని పరిస్థితి ఉందని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతి పెరిగిపోయిందని, నిత్యావసరాల ధరలు, ఇళ్ల అద్దెలు విపరీతంగా పెరిగాయని వెల్లడించారు. 'పాలకులు మా భవిష్యత్తును, కలలను దోపిడీ చేస్తున్నారన్న భావన నాలాగే యువత అందరిలో ఉంది. కష్టపడి చదివినా ఉద్యోగాలు వస్తాయన్న నమ్మకం లేదు' అని ఆమె తెలిపారు.

ఆర్థిక ఒత్తిడి, సామాజిక భద్రతా భారం..

దేశాలు ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఒత్తిడిలో ఉన్నాయి. దాదాపు పది కోట్ల మంది పేదరికం, సామాజిక వేర్పాటు ముప్పును ఎదుర్కొంటున్నారు. నిధుల కొరతతో ప్రభుత్వాలు వారిని ఆదుకోలేకపోతున్నాయి. పైగా సామాజిక భద్రత పథకాలకు కోతలు పెడుతున్నాయి. వీరిలో అత్యధికంగా 26.3 శాతం 18-24 ఏళ్లలోపు వారే ఉన్నారు. మరోవైపు వృద్ధుల జనాభా పెరిగిపోతుండటంతో వారి సంక్షేమానికి తాము అధికంగా కష్టపడాల్సి వస్తోందని యువత భావిస్తోంది. ఫ్రాన్స్‌లో 60 ఏళ్లు దాటినవారు దేశ జనాభాలో పావు వంతు ఉండగా, దేశ సంపదలో 60 శాతం వారి చేతుల్లోనే ఉంది. గ్రీస్, ఇటలీల్లో ఆ దేశాల జీడీపీలో 16 శాతాన్ని పెన్షన్ల కోసమే ఖర్చు చేస్తున్నారు. ఫ్రాన్స్‌లో ఇది 14 శాతంగా ఉంది. ఇది కూడా యువతలో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోందని ప్యారిస్ కు చెందిన 17 ఏళ్ల బిలాల్ నర్జిస్సి తెలిపారు.

ఢిల్లీకి కాంగ్రెస్ ఇక్కట్ల యాత్ర..!

హైదరాబాద్, అక్టోబరు 28 : ఇండీ కూటమి నవంబరు 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన ఓట్ బచావో, దేశ్ బచావో ర్యాలీలో పాల్గొనేందుకు తెలంగాణ నుంచి క్షేత్రస్థాయి కాంగ్రెస్ నేతలు ఉత్సాహం చూపిస్తున్నా.. ప్రయాణానికి ఏర్పాట్లలో టీపీసీసీ ఇబ్బందులు ఎదుర్కొంటోంది. పరిస్థితులను అంచనా వేయడంలో పొరపాట్ల కారణంగా ఆసక్తిగల నాయకులు బస్సుల్లో గంటల తరబడి ఇక్కట్ల యాత్ర చేయాల్సి వస్తోంది. ఓట్ బచావో.. దేశ్ బచావో ర్యాలీని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఏఐసీసీ.. తెలంగాణ నుంచి ఈ కార్యక్రమంలో 15 వేల మంది హాజరు కావాలంటూ టార్గెట్ పెట్టింది. ఈ నేపథ్యంలో ప్రత్యేక రైళ్లు, విమానాల ద్వారా నాయకులను ఢిల్లీకి పంపాలని పార్టీ నేతలు భావించారు. జిల్లాల వారీగా ఢిల్లీకి వచ్చే నాయకుల జాబితా పంపాలని డీసీసీ అధ్యక్షులను టీపీసీసీ చీఫ్ ఆదేశించారు కూడా. అయితే ప్రత్యేక రైళ్లు కేటాయించేందుకు రైల్వేశాఖ నిరాకరించింది. ఢిల్లీ టికెట్‌కు డిమాండ్ పెరగడంతో.. విమానాయాన సంస్థలు టికెట్ ధరలను అమాంతం పెంచేశాయి. హైదరాబాద్ నుంచి ఢిల్లీకి విమాన టికెట్ రూ.20 వేలకు పైమాటే ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఒక వైపున రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను కేటాయించడానికి నిరాకరించడం, మరోవైపున విమానం టికెట్ ధరలు పెరగడంతో ప్రత్యామ్నాయంగా బస్సులనే నమ్ముకోవాల్సిన పరిస్థితి టీపీసీసీ నేతలకు ఏర్పడింది. అయితే తెలంగాణ నుంచి ఢిల్లీకి బస్సు ప్రయాణం 36 గంటలకు పైగా ఉండటంతో పేర్లు నమోదు చేసుకున్నవారిలో ఎంతమంది వెళ్తారన్నది ఆసక్తికరంగా మారింది. చేసేది కూడా ఏమీ లేకపోవడంతో బస్సుల ద్వారానే నాయకులను ఢిల్లీకి పంపాలన్న నిర్ణయానికి టీపీసీసీ వచ్చింది. పార్టీ జిల్లా స్థాయిలో మండల, బ్లాకు అధ్యక్షులు, ముఖ్య నాయకులు, పీసీసీ సభ్యులు, నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారి కోసం జిల్లాకు రెండు బస్సులను ఏర్పాటు చేస్తోంది. అలాగే పార్టీ అనుబంధ సంఘాలకు కొన్ని బస్సుల్ని కేటాయించింది. ఈ నెల 30న ఉదయం రాష్ట్రం నుంచి వంద బస్సుల వరకు ఢిల్లీకి బయలుదేర నున్నాయి. ఈ బస్సులు ఈ నెల 31న సాయంత్రం ఢిల్లీకి చేరుకుంటాయని, ఆ రోజు రాత్రి నేతలు ఢిల్లీలో బస చేసి.. మరుసటి రోజున జరిగే ర్యాలీలో పాల్గొంటారని గాంధీభవన్ వర్గాలు తెలిపాయి. నాయకుల ప్రయాణం, వసతి ఏర్పాట్ల కోసం ఇద్దరు మంత్రులు, ముగ్గురు ఎంపీలతో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఓ కమిటీ వేసిన సంగతి తెలిసిందే. నేతల ఢిల్లీ యాత్ర కోసం టీపీసీసీ ఏర్పాటు చేసిన వంద బస్సు ల్లో బస్సుకు 40 మంది చొప్పున 4 వేల మంది మాత్రమే ప్రయాణించే వీలుంది. అన్ని గంటల ప్రయాణం పట్ల నాయకులు నిరాసక్తత ప్రదర్శిస్తే ఆ సంఖ్య ఇంకా తగ్గేందుకు ఆస్కారం ఉంది. అయితే పార్టీ ఎంపీలు, మంత్రులు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నాయకులు ఢిల్లీకి ఇప్పటికే ఫ్లైట్లు బుక్ చేసుకున్నారని, కొంతమంది నేతలు సాధారణ రైళ్లలో రిజర్వేషన్లూ చేయించుకున్నారని గాంధీభవన్ వర్గాలు తెలిపాయి.

విద్యార్థులు సామాజిక స్పృహను అలవర్చుకోవాలి

ఐఓబి లక్ష్మీపల్లి బ్రాంచ్ మేనే జర్ శివకుమార్

విద్యార్థులకు ఉచితంగా నిఘంటువుల పంపిణీ





ప్రజా దీవెన, దేవరకద్ర: విద్యార్థులు చిన్న తనం నుంచే విధిగా సామాజిక స్పృహను అలవర్చుకోవాలని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ (ఐ ఓ బి) మేనేజర్ కె.శివకుమార్ పిలుపు నిచ్చారు. ఐ ఓ బి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవినీతి నిరోధక చైతన్య వారోత్సవాల్లో భాగంగా దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ప్రాంగణంలో బుధవారం పాలమూరు లయన్స్ క్లబ్ పి ఆర్ ఓ లయన్ అశ్విని చంద్రశేఖర్ సమన్వయంతో అవినీతి ని నిర్మూలిద్దాం దేశాన్ని అభివృద్ధి చేద్దాం అనే అంశం పై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఐ ఓ బి లక్ష్మీపల్లి బ్రాంచ్ మేనేజర్ శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన అవినీతి వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాన కల్పించారు.అవినీతి రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. విద్యార్థులు విద్యార్థి దశ నుంచే నీతి, నిజాయితీ, దేశభక్తిని పెంపొందించుకోవాలని కోరారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని నిజాయితీగా నిర్వర్తిస్తే దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని అభిప్రాయ పడ్డారు. పాలమూరు లయన్స్ క్లబ్ పి ఆర్ ఓ లయన్ అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ అవినీతి నిర్మూలన కోసం ఐ ఓ బి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాన సదస్సు లు నిర్వహించి బహుమతులను ప్రధానం చేయడం అభినందనీయం అన్నారు.

ఈ సందర్భంగా అవినీతిని నిర్మూలిద్దాం - దేశాన్ని అభివృద్ధి చేద్దాం అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన శివ ప్రసాద్ గౌడ్, శ్రీకాంత్, వైష్ణవి లకు బహుమతులను ఐ ఓ బి మేనేజర్ శివకుమార్ , అసిస్టెంట్ మేనేజర్ ఈశ్వరయ్య, సిబ్బంది గోవర్ధన్, శ్రావణ్ కుమార్ లు బహుమతులను ప్రధానం చేశారు. అంతే కాకుండా ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు నిఘంటువులను ఉంచితంగా పంపిణీ చేశారు.బ్యాంక్ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, సిబ్బందిని హెచ్ యం లు, ఉపాధ్యాయులు సత్కరించి అభిందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత ఉన్నత పాఠశాల హెచ్ యం కె.మురళీధర్ , ప్రాథమిక పాఠశాల పాఠశాల ఇంచార్జి హెచ్ యం విజయ లక్ష్మీ, ఐ ఓ బి అసిస్టెంట్ మేనేజర్ ఈశ్వరయ్య, సిబ్బంది గోవర్ధన్, శ్రావణ్ కుమార్, ఉపాధ్యాయులు, శ్రీనివాస్ రావు, డి.శంకర్, అశ్విని చంద్రశేఖర్, కావాలి సుజాత, ఫాతిమా, టి.నాగేశ్వర్ రెడ్డి, ఆంజనేయులు, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

అమ్మాయిలు అదరహో.. జింబాబ్వేపై భారత్ క్లీన్ స్వీప్



జింబాబ్వేతో మూడో వన్డేలో భారత్‌కు 8 వికెట్ల తేడాతో విజయం

మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేసిన టీమిండియా

26 బంతుల్లో హాఫ్ సెంచరీతో మెరిసిన షఫాలీ వర్మ

బౌలింగ్‌లో ఐదు వికెట్లతో చెలరేగిన వైష్ణవి శర్మ

భారత్ చేతిలో వన్డే, టీ20 సిరీస్‌లు కోల్పోయిన జింబాబ్వే

భారత మహిళల క్రికెట్ జట్టు జింబాబ్వేపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. వడోదరలోని బీసీఏ స్టేడియంలో బుధవారం జరిగిన మూడో, చివరి వన్డేలో 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. ఓపెనర్ షఫాలీ వర్మ కేవలం 26 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించి భారత విజయంలో కీలకపాత్ర పోషించింది. తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వేను భారత బౌలర్లు 131 పరుగులకే కట్టడి చేశారు. వైష్ణవి శర్మ 39 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టి తన వన్డే కెరీర్‌లో తొలిసారి ఈ ఘనత సాధించింది. సయాలీ సత్ఘరే, క్రాంతి గౌడ్ చెరో రెండు వికెట్లు తీశారు. జింబాబ్వే జట్టులో మోడెస్టర్ ముపాచిక్వా (37), జోసెఫిన్ కోమో (35) మాత్రమే రాణించారు. అనంతరం 132 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్, కేవలం 17 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. షఫాలీ వర్మ 26 బంతుల్లో 51 పరుగులతో అజేయంగా నిలవగా, మరో ఓపెనర్ ప్రతికా రావల్ (59 నాటౌట్) నిలకడగా ఆడి జట్టును విజయతీరాలకు చేర్చింది. ఈ క్రమంలో షఫాలీ.. వన్డేల్లో భారత మహిళల తరఫున అత్యంత వేగంగా రెండో హాఫ్ సెంచరీ (రిచా ఘోష్‌తో సమానంగా) నమోదు చేసింది. యస్తికా భాటియా డకౌట్ కాగా, హర్లీన్ డియోల్ 19 పరుగులు చేసింది. అంతకుముందు టీ20 సిరీస్‌ను కూడా గెలుచుకున్న భారత్, ఒక్క ఓటమి కూడా లేకుండా రెండు సిరీస్‌లను సొంతం చేసుకుంది. మరోవైపు, జింబాబ్వే జట్టు ఒక్క విజయం కూడా నమోదు చేయకుండానే పర్యటనను ముగించింది.



ఐసీసీ ర్యాంకింగ్స్‌లో మళ్లీ నం.1గా అభిషేక్

నాలుగేళ్ల జడేజా ఆధిపత్యానికి బ్రేక్ వేసిన యాన్సెన్

ఐసీసీ తాజాగా విడుదల చేసిన తాజా ప్లేయర్ ర్యాంకింగ్స్‌లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. భారత యువ సంచలనం అభిషేక్ శర్మ టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో తిరిగి అగ్రస్థానాన్ని కైవసం చేసుకోగా, దక్షిణాఫ్రికా స్టార్ ఆల్‌రౌండర్ మార్కో యాన్సెన్ టెస్టుల్లో ఏకకాలంలో నంబర్ 1 బౌలర్‌గా, నంబర్ 1 ఆల్‌రౌండర్‌గా నిలిచి చరిత్ర సృష్టించాడు. తన కెరీర్‌లో ఈ రెండు కేటగిరీల్లోనూ యాన్సెన్ అగ్రస్థానానికి చేరడం ఇదే తొలిసారి. ఆస్ట్రేలియాతో గెబెర్హాలో జరిగిన రెండో టెస్టులో దక్షిణాఫ్రికా విజయంలో యాన్సెన్ కీలక పాత్ర పోషించాడు. బ్యాటింగ్‌లో 85 పరుగులు చేయడమే కాకుండా, ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఈ అద్భుత ప్రదర్శనతో టెస్ట్ బౌలింగ్ చార్టులో ఐదు స్థానాలు ఎగబాకి ఆస్ట్రేలియా బౌలర్ మిచెల్ స్టార్క్‌ను అధిగమించాడు. ఇక, ఆల్‌రౌండర్ల విభాగంలో యాన్సెన్ భారత స్టార్ రవీంద్ర జడేజాను వెనక్కి నెట్టి అగ్రపీఠాన్ని అధిరోహించాడు. గత నాలుగేళ్లకు పైగా జడేజానే టెస్ట్ ఆల్‌రౌండర్ల జాబితాలో నంబర్ 1గా కొనసాగుతుండటం గమనార్హం. మరోవైపు, టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ తన విధ్వంసకర బ్యాటింగ్‌తో టీ20ల్లో మళ్లీ సింహాసనాన్ని దక్కించుకున్నాడు. న్యూజిలాండ్‌తో వెల్లింగ్‌టన్‌లో జరిగిన మూడో టీ20లో కేవలం 35 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి, మొత్తం 38 బంతుల్లో 113 పరుగులు సాధించాడు. ఈ అద్భుత ఇన్నింగ్స్ ఫలితంగా సహచర ఆటగాడు ఇషాన్ కిషన్‌ను అధిగమించి తిరిగి నంబర్ 1 ర్యాంకును అందుకున్నాడు. అభిషేక్ తొలిసారిగా 2025 జులైలో ఈ ఘనత సాధించాడు. అలాగే సంజూ శాంసన్ ఆరు స్థానాలు ఎగబాకి 20వ ర్యాంకుకు చేరుకోగా, బౌలింగ్‌లో అర్ష్‌దీప్ సింగ్ 15వ స్థానానికి చేరాడు. ఇక, టెస్ట్ బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా నాలుగు స్థానాలు మెరుగుపరుచుకుని రెండో ర్యాంకుకు చేరుకున్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో 179 పరుగులతో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలవడం అతనికి కలిసొచ్చింది. ఈ జాబితాలో ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ మాత్రమే అతని కంటే ముందున్నాడు.

ఇంగ్లండ్ ఆటగాడితో వాగ్వాదం

పాక్ బౌలర్‌కు భారీ జరిమానా.. ఇంకోసారి జరిగితే నిషేధమే!



పాకిస్థాన్ ఫాస్ట్ బౌలర్ హరీస్ రవూఫ్‌కు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) షాక్ ఇచ్చింది. మైదానంలో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు మ్యాచ్ ఫీజులో 20 శాతం జరిమానా విధించింది. అంతేకాదు.. అతడి ఖాతాలో మరో డీమెరిట్ పాయింట్ చేరింది. దీంతో మొత్తం పాయింట్లు ఐదుకు చేరాయి. ఇప్పటికే గతంలో నిషేధం ఎదుర్కొన్న రవూఫ్.. మరోసారి నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఎదుర్కొనే ప్రమాదం ఉంది.

అసలేం జరిగింది?

ఇంగ్లండ్‌తో ఆదివారం లాహోర్‌లో జరిగిన వన్డేలో ఈ ఘటన చోటుచేసుకుంది. పాకిస్థాన్ ఇన్నింగ్స్ 46వ ఓవర్ ముగిసిన సమయంలో వైడ్ కోసం రవూఫ్ అప్పీల్ చేశాడు. ఈ విషయంలో ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ విల్ జాక్స్‌తో వాగ్వాదానికి దిగాడు. అంపైర్ షర్ఫుద్దౌలా హెచ్చరించినా రవూఫ్ వెనక్కి తగ్గలేదు. బ్యాట్ పైకెత్తుతూ వాదన కొనసాగించాడు. జాక్స్ వైపు వెళుతూ అంపైర్‌ను తాకుతూ ముందుకు సాగాడు. ఈ వ్యవహారాన్ని ఐసీసీ తీవ్రంగా పరిగణించింది.

ఐదు డీమెరిట్ పాయింట్లు

24 నెలల వ్యవధిలో రవూఫ్ మూడోసారి తప్పిదానికి పాల్పడ్డాడు. తాజా చర్యతో అతడి ఖాతాలో ఐదు డీమెరిట్ పాయింట్లు చేరాయి. ఐసీసీ నిబంధనల ప్రకారం ఈ వ్యవధిలో నాలుగు పాయింట్లు వస్తే రెండు సస్పెన్షన్ పాయింట్లుగా మారతాయి. దాని ప్రకారం ఒక టెస్టు లేదా రెండు వన్డేలు లేదా రెండు టీ20లపై నిషేధం పడుతుంది. ఎనిమిది డీమెరిట్ పాయింట్లకు చేరితే శిక్ష మరింత పెరుగుతుంది. ఇదే మ్యాచ్‌లో ఇంగ్లండ్‌కూ జరిమానా పడింది. నిర్ణీత సమయంలో మూడు ఓవర్లు తక్కువగా వేసినందుకు ఆ జట్టు ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో 15 శాతం కోత విధించారు. ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్, రవూఫ్ తమపై వచ్చిన అభియోగాలను అంగీకరించడంతో అధికారిక విచారణ అవసరం లేకుండానే ఐసీసీ శిక్షలు ఖరారు చేసింది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ ఒక్క వికెట్ తేడాతో ఇంగ్లండ్‌పై గెలిచింది. షాదాబ్ ఖాన్ అజేయ సెంచరీకి తోడు చివరి వికెట్‌కు రవూఫ్‌తో కలిసి 89 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. దీంతో పాకిస్థాన్ త్రైపాక్షిక వన్డే సిరీస్ ఫైనల్‌కు చేరింది. అక్టోబరు 31న లాహోర్‌లో శ్రీలంకతో తలపడనుంది.



క్రీడాలోకంలో విషాదం

మూడుసార్లు పారా గేమ్స్ స్వర్ణ పతక విజేత నీరజ్ యాదవ్ బలవన్మరణం

భారత క్రీడా రంగంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆసియా పారా గేమ్స్‌లో మూడు స్వర్ణ పతకాలు సాధించి దేశ కీర్తిని పెంచిన స్టార్ అథ్లెట్ నీరజ్ యాదవ్ (42) ఆత్మహత్య చేసుకున్నాడు. ఢిల్లీలోని తన నివాసంలో బుధవారం విషం తీసుకుని బలవన్మరణానికి పాల్పడినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనతో భారత క్రీడాలోకం దిగ్భ్రాంతికి గురైంది. ప్రస్తుతం ఆయన మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఢిల్లీలోని ఆసుపత్రికి తరలించారు. ఈ విషయాన్ని భారత పారా-అథ్లెటిక్స్ జట్టు హెడ్ కోచ్ ఎస్. సత్యనారాయణ ధ్రువీకరించారు. "నీరజ్ ఆత్మహత్య చేసుకోవడం చాలా దురదృష్టకరం. ఇలా జరగడం బాధాకరం" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన ఆసియా పారా గేమ్స్‌కు డోపింగ్ నిషేధం కారణంగా నీరజ్ యాదవ్ అర్హత కోల్పోయారు. ఈ కారణంగానే ఆయన తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురై ఈ తీవ్ర నిర్ణయం తీసుకుని ఉండొచ్చని భావిస్తున్నారు. అయితే, ఆయన ఆత్మహత్యకు దారితీసిన కచ్చితమైన కారణాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. కోచ్ సత్యనారాయణ మాట్లాడుతూ.. "ఆయన ఆత్మహత్యకు కారణం ఇదేనని నేను కచ్చితంగా చెప్పలేను. కానీ, ఒక క్రీడాకారుడు గెలుపోటములను సమానంగా స్వీకరించగలగాలి. ఆయన ఇలాంటి తీవ్ర నిర్ణయం తీసుకోవడం విచారకరం" అని వ్యాఖ్యానించారు. భారత్‌కు చెందిన ప్రతిభావంతులైన పారా అథ్లెట్లలో నీరజ్ యాదవ్ ఒకరు. 2018 జకార్తా ఆసియా పారా గేమ్స్‌లో జావెలిన్ త్రోలో స్వర్ణం సాధించాడు. 2023లో హాంగ్‌జౌలో జరిగిన క్రీడల్లో జావెలిన్ త్రో, డిస్కస్ త్రో విభాగాల్లో రెండు స్వర్ణ పతకాలు గెలిచి చరిత్ర సృష్టించాడు. ఏడేళ్ల వయసులో పోస్ట్-పోలియో రెసిడ్యువల్ ప్యారాలిసిస్‌కు గురైన నీరజ్, మొదట వీల్‌చైర్ టెన్నిస్‌లో రాణించి, ఆ తర్వాత పారా-అథ్లెటిక్స్‌లోకి అడుగుపెట్టాడు. అతడు ఖీ55 కేటగిరీలో (సీటెడ్ షాట్ పుట్, డిస్కస్, జావెలిన్) పోటీ పడుతూ అంతర్జాతీయ వేదికలపై దేశానికి గర్వకారణంగా నిలిచాడు.



ధోనీని తొలగించి స్మిత్‌కు కెప్టెన్సీ

ఆ నిర్ణయంతో అందరం షాకయ్యాం: డుప్లెసిస్

భారత క్రికెట్ దిగ్గజం ఎంఎస్ ధోనీని 2017 ఐపీఎల్ సీజన్‌కు ముందు రైజింగ్ పుణె సూపర్ జెయింట్స్ కెప్టెన్సీ నుంచి అకస్మాత్తుగా తొలగించినప్పుడు డ్రెస్సింగ్ రూమ్‌లోని ప్రతి ఒక్కరూ షాక్‌కు గురయ్యారని దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ వెల్లడించాడు. ధోనీ స్థానంలో ఆస్ట్రేలియా బ్యాటర్ స్టీవ్ స్మిత్‌కు పగ్గాలు అప్పగించడం అందరినీ ఆశ్చర్యపరిచిందని, అప్పటి ఫ్రాంచైజీ యజమాని సంజీవ్ గోయెంకా ఈ నిర్ణయం తీసుకున్నారని గుర్తుచేసుకున్నాడు. క్రిక్‌ఇన్ఫో నిర్వహించిన 'క్రికెటర్స్ ఆన్ క్రికెటర్స్' షోలో డుప్లెసిస్ మాట్లాడుతూ, "2016 సీజన్ తర్వాత ధోనీని కెప్టెన్‌గా తొలగించారు. ఆ నిర్ణయంతో మేమంతా షాకయ్యాం. అంత పెద్ద టోర్నమెంట్‌లో అది అతిపెద్ద నిర్ణయం. ధోనీ స్థానంలో స్టీవ్ స్మిత్ కొత్త కెప్టెన్ అయ్యాడు" అని తెలిపాడు. "అప్పటికి స్మిత్‌కు కెప్టెన్‌గా అంత అనుభవం లేదు. అయినా జట్టును అద్భుతంగా నడిపించాడు. కెప్టెన్‌గా తొలగించిన ధోనీ లాంటి దిగ్గజం జట్టులో ఉండటం స్మిత్‌కు కఠినమైన సవాలే. అయినప్పటికీ స్మిత్ ఆ బాధ్యతను సమర్థంగా నిర్వర్తించాడు. అతని నాయకత్వంలో జట్టు 2017 ఐపీఎల్ ఫైనల్‌కు చేరింది. అయితే, ముంబై ఇండియన్స్‌తో జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్ మ్యాచ్‌లో కేవలం ఒక్క పరుగు తేడాతో ఓటమిపాలయ్యాం. నిజానికి మేం గెలవాల్సిన ఫైనల్ అది. గెలిచి ఉంటే, కెప్టెన్ గా తొలి సీజన్‌లోనే ఐపీఎల్ టైటిల్ సాధించిన ఆటగాడి స్మిత్ నిలిచేవాడు" అని డుప్లెసిస్ వివరించాడు. 2013 ఐపీఎల్ స్పాట్ ఫిక్సింగ్, బెట్టింగ్ కుంభకోణం కారణంగా చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లపై రెండేళ్ల నిషేధం పడిన విషయం తెలిసిందే. ఆ సమయంలో వాటి స్థానంలో రైజింగ్ పుణే సూపర్ జెయింట్స్, గుజరాత్ లయన్స్ జట్లను తాత్కాలికంగా ప్రవేశపెట్టారు. రెండేళ్ల తర్వాత జూళు, జట్లు తిరిగి రావడంతో పుణే, గుజరాత్ ఫ్రాంచైజీలు రద్దయ్యాయి. ఆ తర్వాత ధోనీ తిరిగి చెన్నై జట్టుకు కెప్టెన్‌గా వెళ్లి 2018, 2021, 2023లో టైటిల్స్ అందించాడు. ఇక, అప్పట్లో పుణే ఫ్రాంచైజీ యజమానిగా ఉన్న సంజీవ్ గోయెంకా, ప్రస్తుతం లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు యజమానిగా ఉన్నారు.



స్టార్ల పక్కన ఫ్లాపులొచ్చినా ఆగని ఆఫర్లు

సినిమా ఇండస్ట్రీలో ఒకట్రెండు ఫ్లాపులు పడితేనే హీరోయిన్ల కెరీర్ ముగిసిపోయే రోజులివి. కానీ నిధి అగర్వాల్ కథ మాత్రం ఇందుకు పూర్తి భిన్నం. 'ఇస్మార్ట్ శంకర్' తర్వాత ఆ రేంజ్ బ్లాక్ బస్టర్ పడకపోయినా, ఆమె డైరీలో ఉన్న ప్రాజెక్టుల లిస్ట్ చూస్తే ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందే. భారీ చిత్రాలు చేతిలో ఉన్నప్పుడు మార్కెట్ ఊపందుకోవడం సహజం, కానీ బాక్సాఫీస్ దగ్గర ఫలితాలు తేడా కొట్టినా నిధి డిమాండ్ తగ్గకపోవడం టాలీవుడ్ లో ఒక సరికొత్త మిస్టరీలా మారింది. నిజానికి పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు', ప్రభాస్ 'ది రాజా సాబ్' లాంటి భారీ ప్రాజెక్టుల్లో ఛాన్స్ దక్కడం ఏ హీరోయిన్ కైనా గోల్డెన్ ఆఫర్. కానీ బ్యాడ్ లక్ ఏంటంటే, ఏళ్ల తరబడి సాగిన ఈ భారీ ప్రాజెక్టుల షూటింగులు ఆమె కెరీర్ ప్రైమ్ టైమ్ ను తినేశాయి తప్ప ఆమె ఇమేజ్ ను నెక్స్ట్ లెవెల్ కు తీసుకెళ్లలేకపోయాయి. పైగా 'హరిహర వీరమల్లు' పూర్తయ్యే వరకు ఇతర సినిమాలు ఒప్పుకోకూడదనే కాంట్రాక్ట్ కూడా ఉండేది. 'ది రాజా సాబ్'ను సైతం నిర్మాతల అనుమతితోనే అంగీకరించారు. ఒకవైపు అనూహ్యమైన జాప్యం, మరోవైపు రిలీజైనవి ఆశించిన గుర్తింపు ఇవ్వకపోవడంతో ఎవరైనా అయితే సైలెంట్ అయిపోయేవారు. కానీ నిధి మాత్రం వెనక్కి తగ్గకుండా కొత్త వ్యూహాలతో ముందుకెళ్తోంది. ఇక్కడే నిధి తన కెరీర్ ప్లానింగ్ ను చాలా తెలివిగా మార్చుకుంది. కేవలం టాలీవుడ్ పైనే పూర్తిగా ఆధారపడకుండా ఒకేసారి మూడు ఇండస్ట్రీలపై కన్నేసింది. బాలీవుడ్ లో ఏకంగా మూడు ప్రాజెక్టులు, కోలీవుడ్ లో మరో చిత్రం చేస్తూ నార్త్, సౌత్ రెండింటినీ కవర్ చేస్తోంది. కే చోట ఆగిపోతే కాంపిటీషన్ లో వెనకబడిపోతామనే రియాలిటీని ముందే పసిగట్టి, పక్క భాషల్లో కూడా తన ప్రెజెన్స్ ఉండేలా జాగ్రత్త పడుతోంది. తెలుగులో కూడా ఆమె ఆలోచనా తీరు మారినట్లు కనిపిస్తోంది. స్టార్ హీరోల పక్కన కేవలం రెండు పాటలు, నాలుగు సీన్లకు మాత్రమే పరిమితమయ్యే గ్లామర్ రోల్స్ ను పక్కనపెట్టేస్తోంది. సింపుల్ లవ్ స్టోరీ చేయాలనే ఆసక్తి చూపిస్తూనే, పూర్తిగా తన భుజాలపై నడిచే ఒక లేడీ ఓరియెంటెడ్ సబ్జెక్ట్ ను ఎంచుకోవడం ఆమె తీసుకున్న మంచి నిర్ణయం. కేవలం గ్లామర్ మీదే కాకుండా నటనకు స్కోప్ ఉండే పాత్రలు చేస్తేనే లాంగ్ రన్ ఉంటుందని గ్రహించింది. ప్రస్తుతం మూడు హిందీ, రెండు తెలుగు, ఒక తమిళ చిత్రంతో మొత్తం ఆరు ప్రాజెక్టుల లైనప్ సెట్ చేసుకుంది. హిట్లు లేకపోతే కొత్త అవకాశాలు రావడం గగనమైపోయే ఈ పోటీ ప్రపంచంలో, ఈ స్థాయిలో ప్రాజెక్టులు దక్కించుకోవడం ఆమె కెరీర్ కు ఊరటనిచ్చే అంశం. కథ ఏదైనా సరే గ్లామర్ తో పాటు స్క్రీన్ మీద ఒక ఫ్రెష్ వైబ్ ఇవ్వగలదనే నమ్మకాన్ని ఈ సినిమాలతో నిలబెట్టుకోవాల్సి ఉంది. అయితే ఎన్ని ప్రాజెక్టులు చేస్తున్నామనే దానికంటే చివరకు బాక్సాఫీస్ వద్ద ఎన్ని టికెట్లు తెగాయన్నదే లెక్క. లైనప్ ఎంత స్ట్రాంగ్ గా ఉన్నా, అందులోంచి ఒకటి రెండు డీసెంట్ హిట్లు పడితేనే ఆమె పొజిషన్ కు అసలైన బలం చేకూరుతుంది. మరి రాబోయే ఈ క్రేజీ సినిమాలతో నిధి కమర్షియల్ విక్టరీ ట్రాక్ ఎక్కుతుందో లేదో చూడాలి.



ఈ హీరోయిన్ అడుగుపెడితే చాలు.. సినిమా హిట్ అవ్వాల్సిందే..!

టాలీవుడ్‌లో కొంతమంది హీరోయిన్లు వరుస విజయాలతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తుంటారు. మొదట్లో పెద్దగా గుర్తింపు లేకపోయినా..చేసిన సినిమాలు విజయాలు సాధించడంతో ఒక్కసారిగా క్రేజ్ సంపాదించుకుంటారు. ఇప్పుడు అలాంటి గుర్తింపునే సొంతం చేసుకుంటోంది యంగ్ హీరోయిన్ రితికా నాయక్. ఆమె నటించిన సినిమాలు మంచి గుర్తింపు తెచ్చుకోవడంతో ఈ అమ్మడిని లక్కీ హీరోయిన్ అంటూ ట్యాగ్ లైన్..కూడా వచేసింది. రితికా నాయక్ అశోక వనంలో అర్జున కల్యాణం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. విశ్వక్ సేన్ హీరోగా నటించిన ఈ సినిమాలో ఆమె తన నటనతో ఆకట్టుకుంది. ఈ సినిమా మంచి గుర్తింపు తెచ్చుకోవడంతో రితికాకు టాలీవుడ్‌లో అవకాశాలు పెరిగాయి. ఆ తర్వాత కూడా ఆమె తన కెరీర్‌ను నెమ్మదిగా ముందుకు తీసుకెళ్ళింది. ఇక రితికా నాయక్ నటించిన మిరాయ్ సినిమా కూడా ఆమెకు మంచి గుర్తింపు తీసుకొచ్చింది. ఈ సినిమాతో ఆమెకు మరింత మంది ప్రేక్షకులు దగ్గరయ్యారు. హాయ్ నాన్న సినిమాలో కూడా ఒక చిన్న పాత్ర చేసి ఆకట్టుకుంది. మొత్తానికి ఈ హీరోయిన్స్ సినిమాలో ఉంటే చాలా బిట్ అనే లాగా అనిపించింది. ఇప్పుడు రితికా నాయక్ పేరు మరోసారి వార్తల్లోకి వచ్చింది. పవర్‌పేట సినిమా నుంచి విడుదలైన ప్రత్యేక వీడియోలో ఆమె అందం, గ్లామర్ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ వీడియోలో ఆమె లుక్ చూసిన కొందరు అభిమానులు టాలీవుడ్‌లో ఈ అమ్మడు మరింత బిజీ కావడం ఖాయమని కామెంట్లు చేస్తున్నారు. ఇప్పుడు దాకా ఎప్పుడు కనిపించనంత అందంగా ఈ హీరోయిన్ ఈ వీడియోలో.. కనిపించింది.


ట్రెండీ లుక్స్‌తో ఖుషీ కపూర్.. ఫ్యాషన్ లవర్స్ ఫిదా!

బాలీవుడ్ యంగ్ అండ్ గ్లామరస్ బ్యూటీ ఖుషీ కపూర్ తనదైన ప్రత్యేకమైన ఫ్యాషన్ సెన్స్, గ్లామరస్ స్టైలింగ్‌తో ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తోంది. ఇటీవల జరిగిన దీపావళి వేడుకల కోసం ఈ భామ ధరించిన రాయల్ అవుట్‌ఫిట్ ప్రస్తుతం సోషల్ మీడియాను ఊపేస్తోంది. తన లేటెస్ట్ ఫొటోషూట్‌కి సంబంధించిన ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకోగా, నెటిజన్లతో పాటు ఫ్యాషన్ ప్రియులు కూడా ఆమె రాయల్ లుక్‌కి ఫిదా అయిపోతున్నారు. ఆ విశేషాలు ఇప్పుడు చూద్దాం.. ప్రముఖ ఇంటర్నేషనల్ బ్రాండ్ 'జో మలోన్ లండన్' నిర్వహించిన దీపావళి ఈవెంట్ కోసం ఖుషీ కపూర్ ఎంతో ప్రత్యేకంగా సిద్ధమయ్యారు. ప్రముఖ డిజైనర్ అర్పితా మెహతా డిజైన్ చేసిన అత్యంత అందమైన 'రాయల్ బ్లూ' ట్రెడిషనల్ ఎంబ్రాయిడరీ డ్రెస్‌ను ఆమె ధరించారు. ఈ అవుట్‌ఫిట్‌లో సైడ్, బ్యాక్ ప్రొఫైల్ వ్యూతో దిగిన ఫొటోలను షేర్ చేస్తూ.. "నా డ్రీమ్ డ్రెస్‌లో మెరిసిపోయాను" అంటూ క్యాప్షన్ ఇచ్చారు. ఖుషీ కపూర్ పంచుకున్న ఈ పిక్స్ చూసి ఆమె సోదరి, నటి జాన్వీ కపూర్ "ఎ లిటిల్ ఇన్సేన్" అని కామెంట్ చేయగా, మరో సిస్టర్ అన్షులా కపూర్ "ఇన్సేన్స్" అని పొగడ్తలతో ముంచెత్తారు. ఇక ఓ నెటిజన్ .. "ఇప్పటివరకు నీ లుక్స్ అన్నింటిలో ఇదే బెస్ట్" అంటూ కామెంట్ చేశారు. సెలబ్రిటీల కామెంట్లతో పాటు అభిమానులు కూడా ఈ ఫొటోలకు లైకుల వర్షం కురిపిస్తున్నారు.



గ్లోబల్ ఫేస్ ఆఫ్ బ్యూటీగా అనన్య పాండే

చిత్ర పరిశ్రమలోకి ఎంతోమంది సెలబ్రిటీ కిడ్స్ తమ ఫ్యామిలీ బ్యాక్ గ్రౌండ్ ఉపయోగించుకొని అడుగు పెడతారు. అయితే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టడం సులభమే అయినా ఆ స్థానాన్ని పదిలం చేసుకోవాలి అంటే తమ టాలెంటును నిరూపించుకోవాల్సి ఉంటుంది. అద్భుతమైన నటన, కథల ఎంపిక విషయంలో చాకచక్యంగా వ్యవహరిస్తే తప్ప ఈ పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవడం కష్టం. అయితే మరికొంతమంది కష్టాన్ని ఎదుర్కొంటూ.. తమ టాలెంట్ ని ఉపయోగించుకుంటూ.. అద్భుతమైన కథలతో ప్రేక్షకులను మెప్పిస్తూ తమకంటూ ఒక స్థానాన్ని పరిచయం చేసుకుంటున్నారు. అలాంటి వారిలో ప్రముఖ సెలబ్రిటీ కిడ్ అనన్య పాండే కూడా ఒకరు. నటుడు చుంకీ పాండే కూతురిగా ఇండస్ట్రీలోకి 2019లో స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2 చిత్రంతో అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ.. బాలీవుడ్ లోనే సినిమాలు చేస్తూ మంచి పేరు సొంతం చేసుకుంది. తన అద్భుతమైన నటనతో ఉత్తమ మహిళా అరంగేట్రం విభాగంలో ఫిలింఫేర్ అవార్డు అందుకున్న అనన్య.. ఫోర్బ్స్ ఆసియాలో అండర్ 30 జాబితాలో స్థానం కూడా సంపాదించుకుంది. ముఖ్యంగా అక్కడ హిట్ ఫ్లాప్ తో సంబంధం లేకుండా వరుస అవకాశాలు అందుకుంటూ మంచి ప్రేక్షక ఆదరణ సొంతం చేసుకున్న ఈమె.. గత ఏడాది కేసరి చాప్టర్ 2 అనే కోర్టు రూమ్ డ్రామాలో లాయర్ పాత్ర పోషించి విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంది. అలాంటి అనన్య పాండే నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ అభిమానులను అలరిస్తూ గ్లామర్ తో కుర్రకారు డ్రీమ్ గర్ల్ గా పేరు దక్కించుకున్న విషయం తెలిసిందే. అలాంటి అనన్య పాండే తాజాగా గ్లోబల్ ఫేస్ ఆఫ్ బ్యూటీ అవార్డు అందుకొని మరోసారి వార్తల్లో నిలిచింది. అంతేకాదు ఇన్స్టాగ్రామ్ వేదికగా షేర్ చేసిన ఫోటోలు అందరి దృష్టిని ఆకట్టుకున్నాయి.



Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA